జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 36 విశాఖపట్నం గురువారం 28 సెప్టెంబరు 2023 8 పేజీలు వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.




## జగన్ వ్యాఖ్యలతో...

# వైసీపీ ఎమ్మెల్యేల్లో టెన్షన్..

అమరావతి: ఇన్నాళ్ల కష్టం ఒక ఎత్తు.. ఇకపై ఆరునెలలు మరో ఎత్తు.. చాలామంది సిట్టింగ్‌లకు మళ్లీ టికెట్లు ఇస్తాం.. టికెట్లు రానివాళ్లు కూడా నా వాళ్లే.. వాళ్లను మరోలా గౌరవిస్తాం.. సర్వేలు కొనసాగుతున్నాయి.. ఇంకా కొనసాగుతాయి.. రాబోయే రెండు నెలలు మీ అందరికీ కీలకం.. ఇప్పటివరకు ఒక లెక్క.. ఇప్పటి నుంచి మరో లెక్క. కష్టపడి పని చేయండి.. అంటూ వైఎస్ఆర్‌సీపీ, అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎమ్మెల్యేలు, నేతలకు దిశానిర్దేశం చేశారు. కీలక ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో పార్టీ నేతలు ఇక గేర్ మార్చాల్సిన సమయం వచ్చిందంటూ స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఇకపై దూకుడు పెంచాలని.. వచ్చే ఆరు నెలలు ఎలా పనిచేశామన్నదానిపైనే పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని జగన్ తేల్చిచెప్పేశారు. కష్టపడి పనిచేస్తే 175కి 175 స్థానాలు సాధ్యమేనంటూ పేర్కొన్న సీఎం జగన్.. వై ఏపీ నీడ్స్ జగన్ పేరిట ముందుకెళ్లాలని పార్టీనేతలకు సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై నెలరోజుల పాటు ప్రచారం చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఇక త్వరలో టికెట్లు ఖరారు చేయనున్న నేపథ్యంలో నేతలను ముందుగానే ప్రిపేర్ చేశారు జగన్‌మోహన్‌రెడ్డి.. కొంత మందికి టికెట్లు ఇవ్వలేనంటూ స్పష్టంచేశారు. టికెట్లు రాని నేతలు బాధపడకూడదని.. తనకు అందరూ ముఖ్యమేనని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం అసెంబ్లీ నియోజకవర్గాల్లో విభేదాలు లేకుండా పనిచేయాలి స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ ఆఫీసులో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, పార్టీ జిల్లా అధ్యక్షులతో సీఎం జగన్ మంగళవారం సమావేశం నిర్వహించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్షతో పాటు, భవిష్యత్తు రాజకీయ కార్యాచరణపై నేతలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. (మిగతా 5లో..)



## ఆ ఘటన కలచివేసింది

అమరావతి: వైసీపీ ప్రభుత్వానికి మహిళల రక్షణపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌వ్యాఖ్యానించారు. బుధవారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ మీడియాతో మాట్లాడుతూ..“ఏపీలో నమోదవుతున్న అత్యాచారాలు, హత్యలపై అధికారపక్షం ఎందుకు మౌనం వహిస్తోంది. ఈ దురాగతాలపై స్పందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా..? చిత్తూరు జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యార్థినీ హత్యకు గురైతే సీఎం, హోంమంత్రి, మహిళా కమిషన్ ఎందుకు స్పందించడం లేదు. అనుమానాస్పద మృతి అంటూ అధికారులు తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. (మిగతా 5లో..)

## సోషల్ మీడియాలో జడ్జీలను ట్రోల్ చేయడంపై..

# హైకోర్టు సీరియస్..

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు, కేసుల వ్యవహారంలో జడ్జిలను ట్రోల్ చేసిన వ్యవహారాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీరియస్‌గా తీసుకుంది. దీనికి సంబంధించి ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్ విచారణ సందర్భంగా టీడీపీ నేత బుద్దా వెంకన్న సహా 26 మందికి నోటీసులు జారీ చేయాలని ఏపీ డీజీపీని హైకోర్టును ఆదేశించింది. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో మాజీ సీఎం చంద్రబాబు అరెస్టు తర్వాత ఆయన పిటిషన్లు విచారించిన జడ్జిలు, వారి కుటుంబీకులపై రాజకీయపరంగా ఉద్దేశపూర్వకంగా దూషణల పర్వం కొనసాగుతోందని ఏపీ ప్రభుత్వం హైకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ప్రభుత్వం దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో బుధవారం నాడు విచారణ జరిగింది.




హైకోర్టుకు చెందిన ఇద్దరు న్యాయమూర్తులు, ఏసీబీ కోర్టు జడ్జి కుటుంబం టార్గెట్‌గా సోషల్ మీడియాలో ట్రోలింగ్ నడిచిందని ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ సుబ్రహ్మణ్యం శ్రీరామ్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం తరఫున హైకోర్టులో వాదనలు వినిపించారు. దురుద్దేశపూర్వకంగా జడ్జీలపై ట్రోలింగ్ చేశారని తెలిపారు. జడ్జీలపై సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. ఈ కోర్టు ధిక్కార పిటిషన్‌లో టీడీపీ నేత బుద్ధా వెంకన్న సహ 26 మందిని ప్రభుత్వం ప్రతివాదులుగా ఉన్నారు. ట్రోల్ చేసిన సోషల్ మీడియా ఖాతాలు పరిశీలించి వారికి నోటీసులు జారీ చేయాలని ఏపీ డీజీపీని హైకోర్టు ఆదేశించింది. జడ్జీలపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో టీడీపీ నేతలు బుద్ధా వెంకన్న, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అడ్వకేట్ ఎస్ రామకృష్ణ సహా ప్రతివాదులుగా ఉన్న 26 మందికి ఇప్పుడు పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు. అంతే కాదు ఈ కేసులో ప్రతివాదులుగా ఉన్న గూగుల్, ఎక్స్, ఫేస్‌బుక్‌కు కూడా నోటీసులు ఇవ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఏపీ హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, జిపిఎస్ బిల్లులకు గ్రీన్ సిగ్నల్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించే బిల్లుకు ఆమోదముద్ర వేసింది.. అనంతరం జీపీఎస్ బిల్లును ఏపీ ప్రభుత్వం బుధవారంనాడు ప్రవేశ పెట్టింది. ఏపీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జీపీఎస్ అమలు చేయడం ద్వారా రాష్ట్ర ఖజానాపై రూ. 2500 కోట్ల భారం పడే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తున్నారన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపిందన్నారు. 2014 నుండి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నామని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఆశా వర్కర్ల జీతాలను రూ. 10 వేలకు పెంచిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న సీపీఎస్ ను రద్దు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సీపీఎస్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. సీపీఎస్ కు బదులుగా జీపీఎస్ ను తీసుకు వస్తామని ఏపీ ప్రభుత్వం ప్రకటించంది. దానికి అనుగుణంగానే అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టామన్నారు..

## మణిపూర్‌లో మరో 6 నెలలు ‘అఫ్‌స్పా’ చట్టం పొడిగింపు



ఇంఫాల్: తరచు హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్న మణిపూర్ ను ‘కల్లోలిత ప్రాంతం’ గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సాయుధ బలగాల ప్రత్యేక అధికారుల చట్టాన్ని మరో 6 నెలల పాటు పొడిగించింది. రాష్ట్రంలో 19 పోలీస్ స్టేషన్ల పరిధిలో తప్ప మిగతా అన్ని చోట్లా అక్టోబర్ 1 నుంచి ఇది అమలు చేయనున్నట్టు ఒక అధికార ప్రకటనలో పేర్కొంది. “పదే పదే హింసాత్మక ఘటనలకు కొంత మంది పాల్పడుతున్నందున రాష్ట్రం మొత్తాన్ని డిస్టర్బ్‌డ్ ఏరియాగా ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై ఆరు నెలల పాటు అఫ్‌స్పా కొనసాగుతుంది. గవర్నర్ దీనికి ఆమోదం తెలిపారు.” అని ఆ అధికారిక ప్రకటన పేర్కొంది. కాగా, కల్లోలిత ప్రాంతాల చట్టం పరిధిలోకి రాని 19 పోలీస్ స్టేషన్లలో ఇంఫాల్, లాంఫెల్, సిటీ, సింగ్‌జామెయి, సేక్‌మాయీ, లాంసాంగ్, పస్టోల్, వాంగోయ్, పోరోంపట్, తౌబల్, బిష్ణుపర్, కాక్‌చిన్, జిర్బామ్ తదితర ప్రాంతాలున్నాయి. కొద్దిరోజులుగా హింసాత్మక ఘటనలు తగ్గుముఖం పట్టాయని అనుకుంటున్న తరుణంలో తప్పిపోయిన ఇద్దరు యువకుల మృతదేహాలు తాజాగా వెలుగుచూడటం, ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విద్యార్థులు గత మంగళవారం ఇంఫాల్‌లో నిరసనలకు దిగారు.

## చంద్రబాబుపై వ్యాఖ్యలకు.. కేటీఆర్‌కు రేవంత్ కౌంటర్



హైదరాబాద్: తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌పై మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. బుధవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.... “మంత్రి కేటీఆర్.. చంద్రబాబుకు మద్దతుగా నిరసన తెలిపే వాళ్ల ఓట్లు కావాలి.. కానీ వాళ్లకి హక్కులు లేకుండా చేస్తారా? నిరసన తెలియచేసే వాళ్లని అడ్డుకుంటే ప్రజలు చెంపలు వాయిస్తారు. అవసరం అయితే వినతిపత్రం తీసుకొని అనుమతి ఇవ్వాలి తప్పా... తిరస్కరించడం తప్పు. ఎన్నికల్లో సెటిలర్స్ బీఆర్ఎస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెడుతారు. పన్నులు కట్టించుకొని, ఓట్లు వేయించుకొని మా రాష్ట్రం సమస్య కాదని అంటే ప్రజలు మూతి పండ్లు రాలగొడతారు. ఐటీ రంగం వాళ్లు ప్రొటెస్ట్ చేస్తా అంటే ఒప్పుకోకపోవడానికి హైదరాబాద్ కేటీఆర్ జాగీరా? సీఎం కేసీఆర్ ఢిల్లీ వెళ్లి తెలంగాణ అంశంపై ప్రొటెస్ట్ చేయొచ్చు. ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఇక్కడి ఐటీ వాళ్లు నిరసన తెలియచేస్తే అడ్డుకోవడం ఏంటీ? చంద్రబాబు జాతీయ స్థాయి వ్యక్తి. చంద్రబాబు అంత అనుభవం ఉన్నవాళ్లు వేళ్లపై లెక్కపెట్టవచ్చు” అని రేవంత్‌రెడ్డి మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.


23

మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683



## జి.పి.యస్.జి.ఓ ప్రతులను తగులపెట్టిన ఎపిటిఎఫ్

గుంటూరు: మాయదారి జి.పి.యస్ మాకు వద్దు. మాకు వద్దు అంటూ ఈరోజు అసెంబ్లీలో నిరంకుశంగా వ్యవహరించి జిపిఎస్ బిల్లును ప్రవేశపెట్టి,ఏకపక్షంగా ఆమోదించిన ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఎపిటిఎఫ్ (1938) జిల్లా,నాయుకులు, ఫెడరేషన్ శ్రేణులు గుమిగూడి ప్రతులను దగ్ధం చేసి, కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపే కార్యక్రమం ను చేపట్టినట్లుగా గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రదానకార్యదర్శులు గోవిందు వేళాంగణిరాజు, మేకల సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు . అసెంబ్లీలో జరిగిన విధ్వంసకాండకు నిరసనగా ఈరోజే ఈ కార్యక్రమం చెపట్టామనీ,జి.పి.యస్ వద్దు...ఓ.పి.యస్ ముద్దానీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టె బోయిన నరసింహ రావు మాట్లాడుతూ రాష్ట్ర ఫెడరేషన్ భావించి ఈ నిర్ణయం తీసుకున్నది వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శ్రీ విజయానంద్ గారు తదితరులు పాల్గొన్నారు.

## మహాబోధి కృష్ణమూర్తికి "జాషువా విశిష్ట సాహితీ సేవారత్న" పురస్కారం



అనంతపురం ప్రజాపాలన ప్రతినిధి నగరానికి చెందిన మహాబోధి సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు దాసన్నగారి కృష్ణమూర్తి.. మహాకవి గుర్రం జాషువా సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు.సాహితీ కళా సేవా రంగాలలో విశేష సేవలందిస్తున్న వారికిఅంతర్జాతీయ గుర్తింపు పొందిన "పద్మభూషణ్ మహాకవి గుఱ్ఱంజాషువా స్మారక కళాపరిషత్ " సంస్థవారు ప్రతీయేటా గుఱ్ఱంజాషువా జయంతి వేడుకల సందర్భంగా పురస్కారాలను అందజేస్తున్నారు. ఇందులో భాగంగా 2023 సం..రానికి దాసన్నగారి కృష్ణమూర్తికి 'విశిష్ట సాహితీ సేవారత్న" బిరుదుతో జాషువా పురస్కారం అందజేస్తున్నట్లు అంతర్జాతీయ వ్యస్థాపకచైర్మన్ డా.పెద్దిటి యోహాను ప్రకటించారు.సాహితీవేత్తగా కృష్ణమూర్తి అనేక రచనలుచేస్తూ మహాబోధి సంస్థద్వారా అనేక కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నారు. ముఖ్యంగా అనంతపురం నగరంలో గతంలో జాషువా విగ్రహ ప్రతిష్ట కమిటీలో కార్యదర్శిగా కీలకంగా వ్యహరించారు. వీరి సేవలను గుర్తించిన ఈసంస్థ 35 వ వార్షికోత్సవం మరియు జాషువా జయంతి వేడుకల సందర్భంగా వీరిని "జాషువా విశిష్ట పురస్కారానికి ఎంపిక చేశారు. 2023 విజయవాడలో అక్టోబర్ ఒకటి న జరిగే వేడుకల్లో ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం ప్రదానం చేస్తున్నారు.ఈ సందర్భంగా కృష్ణమూర్తి స్పందిస్తూ పురస్కారానికి, నన్ను జాషువా పురస్కారానికి ఎంపిక చేసిన సంస్థ అంతర్జాతీయ ఫౌండర్ చైర్మన్, డా.పెద్దిటి యోహాను, అంతర్జాతీయ గౌరవాధ్యక్షులు డా.రంగిశెట్టి రమేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.కృష్ణమూర్తికి జాషువా పురస్కారం ప్రకటించిన సందర్భంగా ప్రముఖ సాహితీ వేత్తలు, రచయితలు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, డా.పతికి రమేష నారాయణ, ఆచార్య జి.బాలసుబ్రమణ్యం, డా.గేయానంద్ డా.టి.రాజారామ్,డా.బిక్కికృష్ణ, బోసు డా.రంగస్వామి, నాగలింగయ్య, తోట నాగరాజు, శంకర కుళ్లాయప్ప, చం, షేక్ రియాజుద్దీన్, మధురశ్రీ, అశ్వర్థరెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

## డాక్టర్.ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల ఎన్ఎస్ఎస్ సేవలు ప్రశంసనీయం: చైర్మన్ కావూరి రమణారెడ్డి




చీరాల, సెప్టెంబర్ 27, ప్రజాపాలన : డాక్టర్.ఎన్టీఆర్ ఆహారవిజ్ఞానసాంకేతిక కళాశాల వారి ఎన్.ఎస్.ఎస్.విభాగ సామాజిక సేవలు ప్రశం సనీయమని, గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని తెచ్చేందుకు,ఎన్.ఎస్.ఎస్.విద్యార్థులు గ్రామాలఅభివృద్ధికి, కృషిచేయడం అభినందనీయ మని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు.డాక్టర్.ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతికకళాశాల ఆధ్వర్యంలో, చీరాల మండలం కావూరివారిపాలెంలో నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్.ప్రత్యేక శిబిరంలో,చైర్మన్ రమణారెడ్డి గౌరవఅతిథిగా పాల్గొన్నారు. తొలిరోజు సామాజికసర్వే సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ ఇంచార్జి డా.సిహెచ్.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు రానున్న వారం రోజుల్లో గ్రామఅభివృద్ధి దిశగా, ఉత్సా హంగా కొనసాగాలని సూచించారు.వ్యవసాయ విస్తరణ ఉపాధ్యాయులు డా.ప్రశాంత్ మాట్లాడుతూ, ఈశిబిరంలో విద్యార్థుల బాధ్యతలను వివరించారు.డా.ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ,గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యానికి, ఎన్.ఎస్. ఎస్.విద్యార్థులు తమవంతు కృషి చెయ్యాలని సూచించారు.కావూరివారిపాలెం మండలపరిషత్ ప్రధానోపాధ్యాయులు ఐ.వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ,విద్యార్థులలో ఉత్సాహం నింపుతూ, నేటి గ్రామాలఅభివృద్దే, రేపటిదేశానికి పట్టుకొమ్మలు అని సూచించారు. చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమం, ఏర్పాటుచేయడం హర్షనీయమని,తమవంతు సహాయసహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.

## మా స్నేహం మీద ఒట్టు చంద్రబాబు అలాంటివారు కాదు: చిన్న నాటి సన్నిహితులు



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన న్యూస్): చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా 14వ రోజైన బుధవారం చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద ఆయన చిన్ననాటి స్నేహితులు ఆయనతోపాటు విద్యాభ్యాసము చేసిన సహో ధ్యాయులు, సీనియర్ సిటిజన్స్ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు యొక్క గొప్పతనాన్ని, కృషిని, ప్రజాసేవను, నీతి నిజాయితీని ,తలుసుకొని కన్నీటి పర్యంతమయ్యారు.రోడ్లు అభివృద్ధి చెందితే మిగిలిన రంగాలన్నీ అభివృద్ధి దిశలో పరుగులు తీస్తాయని నాటి ప్రధానమంత్రి వాజ్పాయ్ ని ఒప్పించి దేశం నాలుగు దిక్కులు కలుపుతూ సిక్స్ లైన్స్ రోడ్ల స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టటానికి చంద్రబాబు నాయుడు కృషే కారణం అని అలాంటి గొప్ప నాయకుడు కక్షపూరితమైన స్వార్ధ రాజకీయాలకు గురై రిమాండ్ ఖైదీగా జైలులో ఉంచటం దారుణమన్నారు. విమానా శ్రయాలు, నౌకాశ్రయాలు, రైల్వేలు తదితర ప్రభుత్వ రంగ ఆస్తులన్నీ దేశ సంపదలని, అదేవిధంగా సమాజ అభివృద్ధిలో ఎనలేని పాత్ర పోషించిన ఎన్టీఆర్, అబ్దుల్ కలాం, చంద్రబాబు నాయుడు లాంటి గొప్ప వ్యక్తుల తెలివితేటలు కూడా జాతి సంపదేనని తెలిపారు. రాష్ట్ర, దేశాభివృద్ధికి పాటుపడిన చంద్రబాబుని అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందటం దురదృష్ట కరమని, విడుదల అయ్యేంతవరకు సమిష్టిగా పోరాడుతామని తెలిపారు. సమిష్టిగా ఈ దౌర్భాగ్య ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఎదుర్కోవాలని పిలుపుని ఇచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన గొప్ప విజన్ ఉన్న నాయకుడిని ఈ విధంగా అరెస్ట్ చెయ్యడం రాక్షస కృత్యం అని,దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. జాతీయ సంపదైన చంద్రబాబు చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిరసనలు తెలిపేందుకు మనమందరం కలవాల్సి రావటం బాధాకరమైన విషయమని, జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. అభివృద్ధిని నీతిని అణచి వేయడానికి ప్రస్తుతం ముఖ్యమంత్రి అండ్ కో చేయని ప్రయత్నం లేదన్నారు.రాష్ట్రం లోని అన్ని నదులను, ప్రాజెక్టులు అనుసంధానించి అభివృద్ధి చేయడం ఆయన చేసిన తప్పా... అమరావతిని వేగవంతంగా నిర్మించడం ఆయన చేసిన తప్పా... అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి పొరపాటు లేకపోయినా ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పలేని ప్రభుత్వ దుశ్చర్యను ప్రశ్నిస్తూ మనందరం చంద్రబాబుకు అండగా నిలబడదా మన్నరు. గొప్ప నాయకుడైన చంద్రబాబును కనీస వసతులు లేని జైలులో ఉంచడం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలోనే ఈ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపగలిగిన వ్యక్తి చంద్రబాబు నాయుడు ఒక్కరేన న్నారు. అలాంటి వ్యక్తిని కాపాడు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉ ందన్నారు. దర్శి సంఘ సభ్యులు శ్రీ దిరిశాల రామకృష్ణ మాట్లాడు తూ దేశంలోనే మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి గొప్ప స్థానంలో నిలిపిన చంద్ర బాబు గారిని అరెస్టు చేయడం అన్యాయమని ఖండించారు. సాఫ్ట్వేర్ రంగానికి పునాదులు వేసి ఎంతోమంది పేద పిల్లల భవిష్య త్తుకు బాటలు వేసిన వ్యక్తి చంద్ర బాబు అని చెప్పారు . ఈ కార్యక్ర మంలో పలువురు చంద్రబాబు చిన్ననాటి స్నేహితులు, సమకా లీకులు, సహాధ్యాయులు ,సీని యర్ సిటి జన్స్ పాల్గొన్నారు. వీరికి పలువురు యువత, మహిళలు, నాయకులు సంఘీభావం తెలిపారు.

## మన నేచర్ మన టూరిజానికి ఫ్యూచర్: మంత్రి ఆర్.కె. రోజా



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధిమన నేచర్ మన టూరిజానికి ఫ్యూచర్ అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు యువజనాభివృద్ధి శాఖా మంత్రి ఆర్.కె. రోజా అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం-2023 సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం లో ప్రపంచ పర్యాటక దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే పర్యాటక రంగాభివృద్ధికి విశేష కృషి చేసిన వివిధ వ్యక్తులు, సంస్థలకు టూరిజం ఎక్సలెన్స్ అవార్డ్స్ ను మంత్రి రోజా అవార్డు గ్రహీతలకు అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలకు రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హజరైన మంత్రి రోజా మాట్లాడుతూ టూరిజం అండ్ పర్యావరణ హితమైన ఇన్వెస్ట్మెంట్స్ అనే థీమ్ తో ముందుకు వెళుతున్నామని చెప్పారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన లేపాక్షి గ్రామం 2023లో భారతదేశంలోని ఉత్తమ పర్యాటక గ్రామం లో ఒకటిగా సిల్వర్ కేటగిరీలో ఎంపిక కావటం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. పర్యాటక రంగంలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించడం ద్వారా పెట్టుబడులను, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అధ్వర్యంలో పర్యాటక శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి రోజా తెలిపారు.మన రాష్ట్రానికి ఘనమైన చరిత్ర, ప్రశాంతమైన బీచ్ లు, వన్యప్రాణుల అభయారణ్యాలు, హిల్ స్టేషన్లు, చారిత్రాత్మక ప్రదేశాలు కలిగియున్నాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక పరంగా ఆణిముత్యమని మంత్రి రోజా అన్నారు. కొత్త టూరిజం పాలసీ 2020-25 లో భాగంగా ఇన్వెస్టర్లకు మార్గనిర్దేశం చేయటానికి ఇన్వెస్టర్ ఫెసిలిటేషన్ సెల్ (ఐఎఫ్ సి) ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రతిష్టాత్మక ఒబెరాయ్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ వంటి పెట్టుబడిదారులు ముందుకు వచ్చి మన రాష్ట్రంలో ఐదు ప్రదేశాల్లో 7-స్టార్ హెూటల్ సదుపాయాలతో లగ్జరీ హెూటల్స్ ను ఏర్పాటు చేయటం సంతోషమన్నారు. ఇటీవలే గండికోట, విశాఖపట్నం, తిరుపతి లో మూడు చోట్ల సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి శంఖుస్థాపన చేయటం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ దేశంలోనే టూరిజానికి మన రాష్ట్రం కేంద్రబిందువుగా ఉండటానికి అందరూ కృషి చేయాలన్నారు. టూరిజం శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి డాక్టర్ రజిత్ భార్గవ మాట్లాడుతూ దేశంలోనే అత్యుత్తమ పర్యాటక విధానంగా మన రాష్ట్రం పర్యాటక పాలసీని రూపొందించటంతో పాటు భూమి కేటాయింపులు, స్టాంప్ డ్యూటీ రీయింబర్స్ మెంట్, విద్యుత్ ఖర్చు రీయింబర్స్ మెంట్ వంటి ప్రోత్సహకాలను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర టూరిజం ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. కన్నబాబు మాట్లాడుతూ ఇప్పటికే ప్రతి పది మందిలో ఒకరు టూరిజంపై ఆధారపడి జీవినం సాగిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఇది ఉద్యోగ కల్పనకు అధిక అవకాశాలు కల్పించబడతాయన్నారు.ముందుగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎన్.టి.ఆర్. జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్, టూరిజం శాఖ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ పద్మావతి, ఏపీ హెూటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.వి. స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు పంపిణీతో పాటు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు చేయాలి: మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్



బాపట్ల జిల్లా ప్రజపాలన 27: రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ బంజరు భూములను పేదలకు పంపిణీ చేయడంతో పాటు కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మహాసభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టగా రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్ ఆమోదించారు. ఈ తీర్మానంలో అనేక విషయాలను విల్సన్ ప్రస్తావిస్తూ భూములు పై ఆరుగాలం శ్రమిస్తూ జీవనం భృతి పొందుతూ ఆహార ఉత్పత్తులకు కారుకుల్కైన గ్రామీణ కష్టజీవులకు సాగుభూములు పంపిణీ చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి రాకపోవడం శోచనీయం అన్నారు. స్వాతంత్ర్య అనంతరం వామపక్ష పార్టీలు వ్యవసాయ కార్మిక సంఘాలు దున్నేవారికి భూమి నినాదంతో భూ పంపిణీ కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు చేయడం వల్ల నేడు లక్షల ఎకరాలు పేదలు సాగు చేసుకుంటూ అనుభవిస్తున్నారని తెలిపారు సుదీర్ఘ పోరాట ఫలితంగా 1975లో భూ గరిష్ట పరిమితి చట్టం అమల్లోకి వచ్చిందన్నారు వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు అప్పటి ప్రభుత్వాలచే భూ పంపిణీ చేపించామని తెలిపారు. ఇంకా లక్షల ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటిని భూమిలేని పేదలకు పంపిణీ జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలో 15 లక్షల ఎకరాల పేదల భూములను అంగబలం, అర్థబలం కలిగిన వారి చేతుల్లోకి వెళ్లిపోయాయని వాటిని తిరిగి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు, భూ సీలింగ్ చట్టం ఊసే లేకుండా 2005లో ప్రభుత్వం కోనేరు రంగారావు కమిటీని ఏర్పాటు చేసిందని 104 సిఫారసులు చేస్తే ప్రభుత్వం 74 సిఫారసులను ఆమోదించిందన్నారు. వాటిని ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పేదవాడికి ఒక హెక్టార్ సాగుభూమి ఇవ్వాలన్నారు. నవరత్నాల్లో భూ పంపిణీ కార్యక్రమం చేపట్టాలని డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో తీసుకున్న భూములకు బదులుగా భూమికి భూమి ఇవ్వాలని నిరుపేద నిర్వాసితులకు కూడా భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పక్షాలతో గతంలో లాగే అసైన్మెంట్ కమిటీలను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం నేతలు కార్మికులు ఉద్యమానికి సమయత్వం కావాలని పిలుపునిచ్చారు. వీటితో పాటు ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లోసక్రమంగా నిధులు కేటాయించి ఖర్చు చేయాలని మరో తీర్మానాన్ని ఏకీగ్రవంగా ఆమోదించారు. దళితులపై దాడులను ఆపాలని ఎస్టీ ఎస్టీ సబ్ప్లాన్ సక్రమంగా అమలు జరగాలని మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించటం జరిగింది. అదేవిధంగా అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006ను సక్రమంగా అమలు చేయాలని, ప్రవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని, రాష్ట్రంలో కరువు పరిస్థితులు%--%వలసల నివారణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జగనన్న కాలనీల్లో పక్కా గృహాల నిర్మాణాలు తక్షణమే చేపట్టాలని ఆహార భద్రత పేదలందరికీ కల్పించాలని మహాసభలో ఏకీగ్రవంగా ప్రవేశపెట్టి ఆమోదించటం జరిగింది.

## ప్రాథమిక పాఠశాలల్లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 27:స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనందపురం విశాఖపట్నం జిల్లా లో 11 మండలాలు అన్ని యాజమాన్యాలు ఉన్నత ప్రాథమిక పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ నిమిత్తం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు జిల్లా రిసోర్స్ పర్సన్స్ ఐదుగురు సభ్యులు నిర్వహించారు ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, ఎస్ఎస్ఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేసి శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు తెలిపి తరగతుల అమలు చేయాలని సూచించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మండల విద్యాశాఖ అధికారి గంగరాజు , సందర్శించి ఉపాధ్యాయులకు సూచనలను సలహాలు ఇచ్చారు.

## ప్రజల ఇంటి వద్దకే మెరుగైన వైద్యం

### జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోండి



ప్రజా పాలన ,(ఎస్ఆర్ పురం- ప్రతినిధి): ఎన్ఆర్ పురం మండలం తయ్యూరు సచివాలయ పరిధిలో గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించిన ఏఎన్ఎం చిత్ర. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరు 30 సంవత్సరాల పైబడిన వారు బీపీ షుగర్ మొదలగు నిర్ధారణ పరీక్షలు కచ్చితంగా చేపించుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రజల వద్దకే ఆరోగ్య సురక్ష పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టాలన్నారు గ్రామంలో ఉన్న వృద్ధులకు వికలాంగులకు ఎదుర్కొంటున్న వ్యాధులను పరిరక్షించుకోవాలని అన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడం లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరిత జనార్ధన్, ఆశా వర్కర్ చిట్టెమ్మ , వాలంటరీ ప్రకాష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భవ్యశ్రీ కి న్యాయం జరగాలి: జనసేన డిమాండ్




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 27: చిత్తూరు జిల్లా ఇంటర్మీడియట్ అమ్మాయిని ముగ్గురు వ్యక్తులు అతి దారుణంగా చేసి హత్య చేశారు ఈ సంఘటనపై భవ్యశ్రీ కి న్యాయం జరగాలంటూ భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆదేశాల మేరకు ఆనందపురం జంక్షన్ రూరల్ పార్టీ కార్యాలయం ఆనందపురం భీమిలి పద్మనాభం మూడు మండలాలు జనసేన నాయకులు పార్టీ కార్యాలయం వద్ద క్యాండిల్ ప్రదర్శన చేసి అనంతరం నాయకులు వీర మహిళలు మాట్లాడుతూ విద్యార్థికి న్యాయం చేయలేని ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని కనీసం విద్యార్థి మృతికి అసెంబ్లీలో కూడా ఏ శాసనసభ్యులు మాట్లాడకపోవడం దుర్మార్గమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ ఏం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ విద్యార్థికి న్యాయం జరగాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శాఖరి శ్రీనుబాబు, చందర్రావు,కృష్ణయ్య మజ్జి శ్రీను, పరిమి భువనేశ్వరి, తమ్మిన అప్పలరాజు, తాడివాడ శివకృష్ణ, బొద్దాపు గోవిందు, తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యంగా

# “జగనన్నకు చెబుదాం”కార్యక్రమం నిర్వహణ

### నందివాడలో బుధవారం “జగనన్నకు చెబుదాం” నిర్వహించిన కలెక్టర్



మచిలీపట్నం సెప్టెంబర్ 27 ప్రజాపాలన : ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారంతో పాటు వారిలో సంతృప్తి స్థాయి పెంపొందించేందుకు ప్రభుత్వం” జగనన్నకు చెబుదాం” ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. “జగనన్నకు చెబుదాం” మండల స్థాయి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం బుధవారం స్థానిక కొండపల్లి కన్వెన్షన్ నందు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజత సింగ్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యం అన్నారు. సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు కలెక్టరేట్ వరకు రాకుండా మండలంలోనే అధికారులతో కలిసి “జగనన్నకు చెబుదాం'' కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఇప్పటివరకు ఉంగుటూరు, కోడూరు, మొవ్వ మండలాల్లో జెకెసి నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు నందివాడలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలు, ఇదివరకు పెండింగ్లో ఉన్నవి క్రోడీకరించుకుని, వాటి పరిష్కారానికి జిల్లా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి, అర్జీదారులతో మాట్లాడి, సెల్ఫీ తీసుకుని, తగిన విచారణ నిర్వహించి, నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులే గ్రామాలకు వెళుతున్నందువల్ల ప్రజల్లో సంతృప్తి పెరుగుతుందన్నారు. జగనన్నకు చెబుదాం మండలాల్లో నిర్వహిస్తుండడం వల్ల చాలా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో 33 అర్జీలు అందాయని, మండల పరిధిలో భూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు అందాయన్నారు. తొలుత జాయింట్ కలెక్టర్ నందివాడ మండలంలో జగనన్నకు చెబుదాం పెండింగ్ అర్జీలతోపాటు, రీఓపెన్ కేసులు, అసంతృప్తి కేసులకు సంబంధించి అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. మండలంలో జగనన్నకు చెబుదాంలో రీ ఓపెన్, అసంతృప్తి కేసులలో సంబంధిత అధికారులు తీసుకున్న చర్య నివేదిక సమావేశంలో వివరించారు. జగనన్నకు చెబుదాం పెండింగు కేసులు అన్నీ కూడా వెంటనే విచారించి సరైన సమాధానం పంపాలన్నారు. వర్షపు నీటి సంరక్షణ నిర్మాణానికి పనులు ప్రారంభించిన కలెక్టర్ తొలుత జిల్లా కలెక్టర్ స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఉపాధి హామీ పథకం కింద 12 అడుగుల విస్తీర్ణంలో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణం పనులు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు.

**జగనన్నకు చెబుదాం” అర్జీలు**

నందివాడ మండలం ఇలపర్రు గ్రామంలో గతంలో ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, తిరిగి సర్వే జరిపించి పేదలకు చెందేలా చర్యలు తీసుకోవాలని కుర్మా రాధాకృష్ణ తదితరులు అర్జీ సమర్పించారు. నందివాడలో తమిరిశ రోడ్డులో ఆక్వా చెరువులకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులకు గురైందని, ఫీజులు పోవడం మోటార్లు చెడిపోవడం జరుగుతున్నదని, ఆక్వా రైతులు నష్టపోతున్నారని, సమస్య పరిష్కరించాలని కోరుతూ గరిమెళ్ళ రవి తదితరులు అర్జీ సమర్పించారు. అర్జీల నమోదుకు ప్రత్యేకంగా కంప్యూటర్లతో రిజిస్ట్రేషన్ డెస్క్ ఏర్పాటు చేశారు. అర్జీదారులు కోసం కుర్చీలు ఏర్పాటు చేసి త్రాగునీటి సౌకర్యం కల్పించారు. ఐసిడిఎస్ మహిళలు చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాలు ప్రదర్శించారు. మహిళలకు అవగాహన కల్పించారు. మండల తాసిల్దారు, ఎంపీడీవో కార్యక్రమ ఏర్పాట్లు పర్యవేక్షించారు. డిఆర్ఓ వెంకటరమణ, ఆర్డీవో పద్మావతి, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, డి ఆర్ డి ఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, డీఎస్ఓ పార్వతి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి షాహిద్ బాబు, డిటిడబ్లు ఓ ఫణి దూర్జటి, జిల్లా పరిశ్రమల అధికారి కే వెంకట్రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలల్లో విద్యార్థుల ఎంపిక




కార్వేటి నగరం (ప్రజాపాలన ప్రతినిధి) కార్వేటి నగర మండలం డి ఎం పురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులు ఈనెల 25వ తేదీన తిరుపతి జిల్లా బుచ్చినాయుడుకండ్రిగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా జట్టు ఎంపిక పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడకు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు కేశవులు తెలిపారు 9వ తరగతి చదువుతున్న హెచ్ శశిరాం మరియు పి మోక్ష 14 సంవత్సరాల లోపు విభాగానికి ఏ వనిత పదవ తరగతి విద్యార్థిని 17 సంవత్సరాల లోపు విభాగానికి హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడకు ఎంపికయ్యారని వీరికి క్రీడలలో చక్కటి శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుమల రాజు క్రీడలలోనే కాక యోగ మరియు ఓంకార ప్రాణాయామంలో చక్కటి తర్ఫీదు వలన విద్యార్థులు క్రీడలలోను లోను విద్యాభ్యాసం లోను చక్కగా రాణిస్తున్నారని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన సభను ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను దీనికి కారణమైన వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుమల రాజును అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల లోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి ,చిన్నయ్య శెట్టి, వెంకటరమణయ్య, రంజిత్, రాములు,సుమతి, ఆశ పాల్గొన్నారు

# కోట్ల విజయ భాస్కర్ రెడ్డికి ఘనంగా నివాళి




దాచేపల్లి ప్రజాపాలన న్యూస్ :దాచేపల్లి నగర పంచాయతీలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ మాట్లాడుతూ రెండుసార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రిగా ఆనాటి ప్రధాని మంత్రులు శ్రీమతి ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు ప్రధాన మంత్రులుగా ఉన్న కాలంలో షిప్పింగ్ అండ్ ట్రాన్స్పోర్ట్ శాఖ మంత్రిగా, ఆ తరువాత పరిశ్రమల శాఖ మంత్రిగా న్యాయశాఖ మంత్రిగా పనిచేసి ఆ మంత్రిత్వ శాఖ వన్నెతెచ్చినటువంటి గొప్ప పరిపాలన దక్షుడు కోట్ల ఏ భాస్కర్ రెడ్డి అని తెలిపారు. 1947 వ సంవత్సరంలో మద్రాసులో బిఎల్ పూర్తి చేసి హైకోర్టులో కొంతకాలం న్యాయవాదిగా పనిచేసే ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ ద్వారా చిత్తూరు జిల్లా స్టూడెంట్స్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, ఆ తర్వాత మద్రాస్ స్టూడెంట్స్ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యునిగా పని చేశారు దేశ స్వాతంత్ర పోరాటంలో విద్యార్థులతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు అని, ఒకసారి మదనపల్లిలో ఊరేగింపు సందర్భంగా ఆయన జాతీయ జెండాను పట్టుకోవడంతో పోలీసులు లాఠీచార్జి చేసి విపరీతంగా కొట్టడం జరిగిందని,అయినను ఆయన జాతి జెండాను వదలలేదని ,స్పృహ తప్పే వరకు పోలీసులు చితకబాదినను ఆ దెబ్బలకు మూడు నెలలు పాటు చికిత్స చేయించుకోవాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. దీనిని బట్టి ఆయనకు మాతృ భూమి మీద ఎంత ప్రేమ ఉందో ఇట్టే ప్రజలకు అర్థమవుతుంది దేశానికి ఇంత సేవ చేసినటువంటి కోట్ల విజయ భాస్కర్ రెడ్డిని స్మరించుకోవడం దేశ ప్రజలకు ఎంతైనా అవసరమని ఆయన గుర్తు చేశారు ఇలాంటి నాయకుడును దేశ ప్రజలు ఎప్పటికీ తమ గుండెల్లో గుర్తుంచుకుంటారని ఆయన హితువు పలికారు .ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కిలో రూపాయి 90 పైసలకు బియ్యాన్ని ప్రవేశపెట్టిన బలహీనవర్గాల పథకానికి ఆద్యుడు, అంతేకాకుండా 1970 లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న రోజుల్లో ఎల్ఐసి నుంచి 14 కోట్ల రుణం తీసుకొని ప్రభుత్వం తరపున బలహీన వర్గాలకు అనేక ఇండ్లను నిర్మించిన మహానుభావుడు కోట్ల అని తెలిపారు. రాష్ట్రంలో రైల్వే లైన్లను బ్రాడ్ గేజ్ గా మార్చటంలో ఆయన కీలక పాత్ర పోషించారనీ, కాంగ్రెస్ అత్యుత్తమ వర్కింగ్ కమిటీ సి డబ్ల్యూ సి సభ్యునిగా రెండుసార్లు ఎంపికై ఆయన జీవితాంతం కాంగ్రెస్ వాదిగా మిగిలిపోయారనీ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎక్కువగా చొరవ చూపేవారనీ, 30 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యను 1994లో పరిష్కరించి కర్నూలు జిల్లా నందికొట్కూరులో సభను ఏర్పాటు చేసి ఆనాటి ప్రధానమంత్రి ఆనాటి లోక్సభ స్పీకర్ శివరాజ్ పాటిల్ ద్వారా నిర్వాసితులకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకున్న మహానుభావుడు స్వచ్ఛమైన రాజకీయాలు విలువలు గల రాజకీయాలు మాటవిస్తే తప్పే ప్రసక్తే లేదని మాట మీద నిలబడి తనను నమ్ముకున్న వారికి న్యాయం చేయటానికి ఎంతకైనా తెగించే వ్యక్తిత్వం గల మొండిఘటం కోట్ల విజయభాస్కర్ రెడ్డి అంతటి విలువలతో కూడుకున్న రాజకీయాలు చేసిన మహానుభావుడు కోట్ల విజయభాస్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు షేక్ సైదా మాదాసు ఆదినారాయణ, వి శేఖర్ ,రమేష్ ,పుల్లారావు ,ఖాసీం వలి మస్తాన్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్యకు కరెన్సీ అలంకారం



మచిలీపట్నం సెప్టెంబర్ 27 ప్రజాపాలన :మచిలీపట్నం ఆర్టీసీ కాలనీలోని శ్రీ విజయ గణపతి దేవాలయంలో వినాయక చవితి పురస్కరించుకుని 27 లక్షల 50 వేల రూపాయల నూతన కరెన్సీ తో అలంకారం చేశారు. బుధవారం సిద్ధి బుద్ధి శ్రీ విజయ గణపతి శాంతి కల్యాణం ఘనంగా నిర్వహించారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ 15 వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ దంపతులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొట్టే వెంకట్రావు జయలక్ష్మి నరాహర శెట్టి శివాజీ దంపతులు దేవాలయ అధ్యక్షులు చలమలశెట్టి అయ్యపరావు దంపతులు వినాయకుని కళ్యాణాన్ని నిర్వహించారు. దేవాలయ అర్చకులు భాస్కర్ శర్మ మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు మధ్య భారీ లడ్డుని నివేదనగా పెట్టి సిద్ధి బుద్ధి వినాయక కళ్యాణాన్ని జరిపించారు అనంతరం మూడువేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మచిలీపట్నంలో వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు గణపతి ఆలయానికి విచ్చేసి దీవెనలు పొందారు. మత్తి సందీప్ సింధు దంపతులు తయారు చేయించి ఇచ్చిన 11 కేజీల నీతి లడ్డును వేలంపాట నిర్వహించారు. అడపాల వెంకటేశ్వరరావు. 1,05,500 భారీ లడ్డుని వేలంలో పాడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తోట శ్రీనివాసరావు, తోట భాస్కరరావు, కార్యదర్శి శాయన శివయ్య, కోశాధికారి బచ్చు వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.




# మమ్మల్ని అడిగేది ఎవడ్రా..!

### పదవులకు రాజీనామా చేసినా నేటికి అవే వాహనాలపై డిప్యూటీ మేయర్




మచిలీపట్నం సెప్టెంబర్ 27 ప్రజాపాలన :మొదటి కార్పొరేషన్ పదవులకు రాజీనామా చేసిన నేటికీ వాహనాలపై డిప్యూటీ మేయర్ నేమ్ ప్లేట్ తోనే కొనసాగింపు మచిలీపట్నం బుధవారం బందరు మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్ రూపాంతరం చెందిన తరువాత మున్సిపాలిటీ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ నగర పాలకమండలి పగ్గాలు చేపట్టింది. నగర కార్పొరేషన్ కు కార్పొరేటర్ గా ఎన్నిక కాబడిన వారి నుండి అధిష్టానం మేయర్, డిప్యూటీ మేయర్లుగా రెండున్నర సంవత్సరాలు పదవి కాలం నిర్ణయించి మచిలీపట్నం నగరపాలక సంస్థకు పదవులకు ఎంపిక చేశారు. ఇటీవల కాలంలో రెండున్నర సంవత్సరాలు పూర్తయినందున గతంలో ఉన్న మేయర్ డిప్యూటీ మేయర్ గా కొనసాగిన కార్పొరేటర్లు బందర్ కార్పొరేషన్ కు పదవులకు రాజీనామా చేశారు. ఈ మధ్యకాలంలోనే నూతన మేయరు చిటికెన నాగేశ్వరమ్మను డిప్యూటీ మేయర్లుగా ఇద్దరు మహిళలతో ప్రమాణ స్వీకారం చేయించి నూతన నగరపాలక సంస్థ పాలక మండలి కొలువు తీరింది. కాగా గతంలో డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేసిన కార్పొరేటర్ తన వాహనం పై డిప్యూటీ మేయర్ నేమ్ ప్లేట్లను తొలగించకపోవడం, డిప్యూటీ మేయర్ నేమ్ ప్లేట్ పై మాజీ అని లేకపోవడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేసిన కార్పొరేటర్ తన వాహనం డిప్యూటీ మేయర్ నేమ్ ప్లేట్ తో నగరంలో సంచరిస్తుంటే కొత్త గా నియమింపబడిన డిప్యూటీ మేయరో, మాజీ డిప్యూటీ మేయరో తెలియక ప్రజలు, సచివాలయ సిబ్బంది, వాలింటర్లు, అధికారులు సతమతమవుతున్నారు. ఇప్పటికైనా నాయకులు స్పందించి రాజీనామా చేసిన డిప్యూటీ మేయర్ వాహనం పై గల నేమ్ ప్లేట్ ముందు మాజీ అని వ్రాయించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి పుల్ స్టాప్ పెట్టవలసిందిగా కోరుకుంటున్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 28, సెప్టెంబరు 2023

# అరెస్ట్ వెనక 'ఇనాక్యులమ్ ఎఫెక్ట్'!

చంద్రబాబు అరెస్ట్ వెనుక ఉన్న బలమైన కారణం జగన్‌రెడ్డి 'ప్రతీకారం' అని మాత్రమే తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. మేధావులుగా చలామణి అవుతున్న వారి విశ్లేషణల్లో కూడ అంతకుమించి కొత్త కోణం వెలికి రావటం లేదు. ఇక చంద్రబాబు అరెస్ట్ 'న్యాయమే'ననే వైసీపీ నాయకులు, తొత్తు మేధావులు కూడా చంద్రబాబు ఏదో అవినీతికి పాల్పడ్డారని చెప్పడానికే ప్రయాస పడుతున్నారు. చంద్రబాబును ఒక వ్యక్తిగా, రాజకీయ నాయకుడిగా పరిమితంగా పరిగణిస్తే వ్యాఖ్యానాలు, విశ్లేషణలు ఇంతకు మించి పరిణతి ప్రదర్శించలేవు. గత 70 ఏళ్ల భారత చరిత్రలో, 40 ఏళ్ల తెలుగు రాష్ట్రాల భూత, భవిష్యత్, వర్తమానాల్లో ఏ కాలంలోనూ చంద్రబాబు లేని సమాజాన్ని ఊహించుకోవటం సాధ్యం కాదు. అటువంటి చంద్రబాబు అనే ఒక 'వ్యవస్థ'ను కూకటివేళ్లతో శాశ్వతంగా పెకలించే ప్రయత్నం జరుగుతున్నప్పుడు, ఉపరితల విశ్లేషణలను పక్కనబెట్టి, రాజకీయ సామాజిక తంత్రంలో 'ఇనాక్యులమ్ ఎఫెక్ట్'ను ఎంత పకడ్బందీగా అమలు చేస్తున్నారో గమనిస్తే, పొంచి ఉన్న ప్రమాదాలు, చీకటి కోణాలు వెలుగు చూస్తాయి. చంద్రబాబు అరెస్ట్ ప్రధాని మోదీ, హెూమ్ మంత్రి అమిత్ షాల ప్రేరేపణతోనే జరిగింది అనటంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ఈ వయస్సులో కూడ చంద్రబాబు ఆరోగ్యంగా ఉండటం, అలుపులేకుండా గంటల తరబడి ప్రసంగాలు చేస్తూ, ఊరూరా తిరుగుతూ ప్రజలను చైతన్యవంతులను చేయటం, ప్రజల్లో అంతులేని ఆదరణ పొందుతుండటం గురించి సొంత పార్టీ నేతల నుంచి, జనసేన నుంచే గాక ఇంటలిజెన్స్ ద్వారా కూడా కేంద్రానికి సమాచారం ఉంది. నిజానికి చంద్రబాబు, తెలుగుదేశం కనుమరుగైతే గాని, భారతీయ జనతా పార్టీ దక్షిణాదిలోకి అడుగు పెట్టలేదని మోదీకి, అమిత్ షాకు కూడా అర్థమైంది. పోనీ తెలుగుదేశంతో పొత్తు పెట్టుకొంటే కేవలం కొన్ని సీట్లతో సరిపెట్టుకోవలసిందే. కానీ, ఆంధ్రలాంటి ప్రకృతి వనరులు అపారంగా ఉన్న ధనిక రాష్ట్రం నుంచి గుజరాత్ పెట్టుబడిదారులకు దోచిపెట్టడానికి వీలు ఉండదు. ఆ అవకాశం జగన్‌రెడ్డి వంటి తొత్తులు ముఖ్యమంత్రులుగా ఉంటేనే సాధ్యం. లేదా బీజేపీనే స్వయంగా రాష్ట్ర పగ్గాలు పడితే ఇక ఆకాశమే హద్దు. ఒకసారి తెలుగుదేశం స్థానాన్ని బీజేపీ ఆక్రమిస్తే ఆ తరువాత వైసీపీ నుంచి రాష్ట్రానికి సులభంగా విముక్తి కలిగించవచ్చు. జగన్‌రెడ్డి కేసులు కేంద్రం చేతిలో ఉన్నంత కాలం అతడిని ఉంచటమా, పీకేయటమా అన్నది బీజేపీకి మంచి నీళ్లు తాగినంత సులువు. కాబట్టి సమస్యల్లా చంద్రబాబు, తెలుగుదేశమే. చంద్రబాబును, తెలుగుదేశాన్ని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి ఆ స్థానంలో బీజేపీ రావాలంటే పన్నాల్సిన పన్నాగాలను జగన్‌కే అప్పచెప్పింది కేంద్రం. సామాజిక సిద్ధాంతాలలో 'ఇనాక్యులమ్ ఎఫెక్ట్' అనే సిద్ధాంతం ఉంది. దాని ప్రకారం- ఏదైనా తీవ్రమైన సామాజిక చర్యకు ఒడిగట్టే ముందు అతి తక్కువ స్థాయిలో దానిని (తాము భవిష్యత్తులో చేపట్టబోయే దానిని) సూచనగా ప్రజలలోకి వదులుతారు. ప్రజల్లో వచ్చే స్పందనను జాగ్రత్తగా అంచనా వేస్తారు. ముందు ప్రజల్లో కొంత అలజడి, వ్యతిరేకత, తిరుగుబాటు వస్తుందని గ్రహించి పోలీసులను, అవసరమైతే పారామిలటరీ బలగాలను సిద్ధంగా ఉంచుతారు. మొదటిసారి పొంగులా వచ్చి చల్లారిన తరువాత, వెంటవెంటనే తీవ్ర చర్యలకు దిగుతారు. ప్రజలు గతంలో చేసిన ప్రతిఘటన రెండవసారి చేయలేరు. వారు క్రమంగా ఈ తీవ్ర చర్యలకు అలవాటు పడిపోతారు. అంటే మశూచి వ్యాధి రాకుండా ముందుగా ఇచ్చే వాక్సిన్ లాంటిది అన్నమాట. అందువల్ల దీనికి 'ఇనాక్యులమ్ ఎఫెక్ట్' అని పేరు వచ్చింది. ఉదాహరణకు, గుజరాత్ అల్లర్లు అక్కడి అప్పటి ప్రభుత్వ సహకారంతోనే జరిగాయి. మోదీ తిరిగి అధికారంలోకి వచ్చాడు. గుజరాత్ అల్లర్లలో ముస్లింలు దారుణ హింసకు గురైనా, ముస్లింలకు ప్రభుత్వం కావాలనే రక్షణ కల్పించకుండా దారుణాలు జరిపించినా, హిందువులు మోదీని హీరోగా భావించారు. అందుకే నేటిదాకా బీజేపీయే గుజరాత్‌ను పాలిస్తున్నది. నాడు గుజరాత్ అల్లర్లలో ఏమి జరిగిందో ప్రజలకు తెలియపర్చాలని బీబీసీ చేసిన ప్రయత్నానికి కేంద్రం ఎలా అడ్డుపడిందో తెలిస్తే గాని మనకు ఈ రాష్ట్రంలో రాబోయే రావణ కాష్టం గురించిన ఒక అంచనా, ఆలోచనా రాదు. తమకు వ్యతిరేకంగా ఏమైనా రాస్తారనిపిస్తే ఆ మీడియాని సమూలంగా నాశనం చేసి, కేసులు పెట్టి వేధించే విషయంలో మోదీకి, జగన్‌కు, కేసీఆర్‌కు తేడా ఏమీ లేదు. వీరంతా కన్నుమూసే వరకూ అధికారంలో ఉండాలని కోరుకునేవారే. అందుకు అవసరమైతే దేనికైనా సిద్ధపడతారు. వీరు అవినీతి దురంధరులు కానీ తాము ఎంతో నిజాయితీపరులమని, తమ వ్యతిరేక వర్గంలోని వారే భయంకర అవినీతిపరులని ప్రచారం చేస్తుంటారు. నెహ్రూ, గాంధీ, సోనియా అవినీతికి పాల్పడి దేశాన్ని నాశనం చేసారని మోదీ ప్రచారం చేస్తే, చంద్రబాబు అంత అవినీతిపరుడు ప్రపంచంలోనే లేడని జగన్ అంటాడు. గతంలో జగన్, రాజశేఖర రెడ్డి అవినీతి బాగోతాలు వెలుగుచూసినప్పుడు తొలుత నిర్ఘాంతపోయిన తెలుగు ప్రజలు అనంతరకాలంలో నిరంతరం కొత్త విషయాలు వెలుగులోకి వస్తూన్నా పెద్దగా స్పందించటం మానేశారు. పైగా అందరు నాయకులు అవినీతిపరులే, వీళ్ళకోసం మనం ఎందుకు పోరాటాలు చేయాలి అని నిశ్చయించుకొంటారు. ఇలాగే, చంద్రబాబు, పవన్, లోకేష్ లాంటి నాయకులపైన నిజాయితీ లేనివారిగా ముద్ర వేస్తే వారు అధికారంలోకి వచ్చే అవకాశాలను దెబ్బతీయవచ్చు అన్నదే బీజేపీ, వైసీపీ పథకం. అందులో భాగంగానే పవన్ పైన 'దత్తపుత్రుడు', 'ప్యాకేజీ పుత్రుడు' వంటి ఆరోపణలు. ఎప్పుడైతే అవి పనిచేయట్లేదు అనే భావన కలుగుతుందో అప్పుడు 'ఇనాక్యులమ్ ఎఫెక్ట్'లో రాజకీయ తంత్రానికి తెరలేపుతారు. ఇందులో భాగంగానే చంద్రబాబు అరెస్ట్ జరిగింది. ముందు ముందు లోకేష్‌ను అరెస్ట్ చేస్తామని, ఉగాది తరువాత తెలుగుదేశం ఉండదని బొత్స సత్యనారాయణ వంటివారు అనటం వెనకాల ఇదే సిద్ధాంతం ఉంది. అది ఆషామాషీగా అన్నది కాదు. ఉన్నత పోలీస్ అధికారులు, జడ్జీలతో సహా అందరూ ఏకపక్షంగా ప్రవర్తించటానికి కారణం కేంద్రం నుంచి, రాష్ట్రం నుంచి వారికి అందుతున్న ఉప్పే. న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కత్తి పట్టడం తప్ప వేరే మార్గం లేదనడానికి కారణం కూడా చూచాయగా ఇందుకు సంబంధించిన కొన్ని శకునాలు ఆయనకు అర్థం కావటమే. సొంత బాబాయిని చంపించి నిర్భయంగా తిరుగుతున్నవాడిని మోదీకి దత్తపుత్రుడిగా అభివర్ణించిన నిర్మలమ్మ మాటలను విస్మరించడానికి లేదు. ఈ నేపథ్యంలో చంద్రబాబుకు ప్రాణహాని ఉందని ప్రజలు, రాజకీయ నాయకులు భయపడటం నిష్కారణమేమీ కాదు.

# "సాహితీ సమరాంగణంలో విశ్వకవి సామ్రాట్ జాషువా"



అక్షరాకృతి మొదలు అన్నింటా భారతీయ వైభవంతో పాటూ వర్ణవ్యవస్థ కూడా కులమతాల ఆకృతిదాల్చి కుగ్రామాల నుండి విదేశీ సంస్కృతీ సమాజంలోకి కూడా విస్తరించింది. ఆయా దేశాలలో బ్రాహ్మణీయ ఆధిపత్య భావజాల ఛాయలతో ప్రత్యక్షంగా, పరోక్షంగా అక్షరానికీ వివక్షలుతప్పలేదు. అలాంటి సమరస్థలి నుండీ సాహితీ సాంప్రదాయపు కట్టుబాట్లను చీల్చుకుంటూ ఉద్భవించిందొక 'అస్పృశ్యకలం' ఆ కలమే నాలుగు పడగలపై నర్తించి, తన సాహిత్య ప్రతిభతో నలుగురినీ మెప్పించి వారి చేతనే జేజేలు అందుకున్న కలం యోధుడు గుర్రం జాషువా! వీరి జీవితం సాహిత్యం వేరువేరు కాదు. సాగర గర్భం లాంటిది, వడగాల్పుల మధ్య వెన్నెల లాంటి చల్లని రచనలు చేశారు, జాషువాకు గురువులిద్దరు అన్నాడు అవి పేదరికం కులమత బేధం, ఒకటి సహనాన్ని రెండోది ఎదురించే శక్తిని నేర్పాయి. ప్రాచీన పద్యాకృతిని ఆధునికంచేస్తూ, కులమతాల వికృతిని జోడించిన 'అక్షర శిల్పి' కళాప్రపూర్ణ మహాకవి గుఱ్ఱంజాషువా. జాషువా జీవితాన్ని సాహిత్యాన్ని సామాజిక కోణంలో పరిచయం చేసుకుందాం : యాదవ కులస్థుడైన వీరయ్య, మాదిగ కులానికి చెందిన లింగమాంబ దంపతులకు 1895 సెప్టెంబరు 28వ తేదీన గుంటూరు జిల్లా వినుకొండ దగ్గర చాట్రపాడులో జన్మించారు. జాషువా ఎదిగే క్రమంలో సహజంగానే ఆనాటి సాంఘిక పరిస్థితులు వీరిని తక్కువగా చూసేవారు, వీటి కారణంగా జాషువా చదువు మానేసి, ప్రకృతిలో బాగా తిరిగి స్ఫూర్తి పొందారు. జాషువాకు 15 ఏళ్లకే మేనమామ కూతురు మేరీతో వివాహం జరిగింది. వీరికి ముగ్గురు కుమార్తెలు ఇద్దరు కుమారులు, 1956లో భార్య మేరీ మరణించగా 1961లో ఒకప్పటి తన ఉద్యోగ సహచరిని విమలమ్మను ద్వితీయ వివాహం చేసుకున్నారు. తొలి రోజుల్లో, జాషువా గొప్ప సాహిత్యాభిమాని, అవధానాల మీద ఆసక్తి ఎక్కువ, స్నేహితుడు దీపాల పిచ్చయ్యశాస్త్రితో కలిసి ఆశుకవిత్వం అలవాటయింది. సంస్కృతం చదివి పండితులతో పరిచయం చేసుకోవాలని కోరిక, సంస్కృత పండితుడు జూపూడి హనుమత్ శాస్త్రి ఆదరించి కాళిదాస త్రయాన్ని బోధించాడు, అదే గబ్బిలం కావ్య రచనకు ప్రేరణ. అయితే హిందూ మత కావ్యాలు శాస్త్రాలు పురాణాలు అధ్యయనం చేస్తున్నాడని క్రైస్తవ మిషనరీలు ఉద్యోగం నుండి జాషువాను వెలేశారు. తర్వాత ఎన్ని ఉద్యోగాలు చేసినా అక్కడ కుల మతాలు వెక్కిరింపులతో దారిద్ర్యమే అనుభవించాడు. జాషువా సాహిత్య ప్రయాణంలో.. దాదాపు 30 కి పైగా రచనలు చేశాడు, జాషువా అనగానే సాహిత్య లోకంలో మొదట గుర్తొచ్చేది గబ్బిలం కావ్యం, ఇది 1941 లోనే రాశారు, అన్ని రకాల పీడనలతో అరుంధతి సుతుడు ఎదుర్కొంటున్న అమానవీయ పరిస్థితులను ఎవరికీ చెప్పుకోలేక, ఊరి చివర పాడుపడ్డ శివాలయంలో రాత్రివేళ పూజారిలేని సమయాన సంచరించే మరో అస్పృశ్య జీవి గబ్బిలంతో, తన ఆత్మకథ నివేదనను ఆ పరమేశ్వరుని చెవిలో చెప్పమంటూ గబ్బిలంద్వారా పంపేసందేశమే గబ్బిలం కావ్యం. సాహిత్యంలో గబ్బిలంను వస్తువుగా చూడటం ఇదే మొదటి ప్రయోగం. తరాలుగా జరుగుతున్న వివక్షల భాషకు తొలి నిఘంటువే గబ్బిలం. చెప్పులు కుట్టి జీవనం చేస్తున్న మాదిగ అరుంధతి సుతుడుకథ. ఈకావ్యం రాశాక, తెలుగు సాహిత్యాన్ని గబ్బిలం ముందు గబ్బిలం తర్వాతగా ప్రస్తావించే దశకు చేరుకుంది. చాతుర్వర్ణ వ్యవస్థ గురించి జాషువా చెబుతూ 'కసరి బుస కొట్టు నాతని గాలి సోక నాలుగు పడగల హైందవ నాగరాజు' అంటూ, 'చెమటోడ్చి ప్రపంచమునకు భోజనము బెట్టు వానికి భుక్తి లేదంటాడు, భరతమాత కడగొట్టు బిడ్డడుగా పుట్టిన ఆ గర్భ దరిద్రుడు వీడు అంటూ 'నీ భరత వీరుని పాదము కందకుండగా చెప్పులు కుట్టి జీవనం చేయును గాని నిరాకరింప లేదెప్పుడు? అందుకే అప్పు వడ్డది సుమీ భరతావని వీని సేవకున్' అంటాడు, వేల ఏండ్లుగా వెట్టి చాకిరీలోనే అస్పృశ్యులు కడతేరి పోతున్నారని, వీరికి ఈదేశం ఎంత సేవ చేసినా వీరి రుణం తీర్చుకోలేనిదని అంటాడు జాషువా. 'గవ్వకు సాటి రాని పలుగాకుల మూకలసూయ చేత నన్నెవ్విది దూరినన్ నన్ను వరించిన శారద లేచిపోవునే' ఇక్కడ కవికి ఎంత ధైర్యం తెలుసా, నన్ను వరించిన సరస్వతి లేచిపోవుననే ప్రయోగమది, అదీ జాషువా కవిత్వమంటే. 'నా కవితావధూటిని భళీభళియని మెచ్చుకున్న వారే నీదే కులమన్న ప్రశ్నవెలయించి చివాలున లేచిపోవుచో బాకున గుమ్మినట్లగున్ పార్థివచంద్రా! వచింప సిగ్గగున్ 'అంటూ నాప్రతిభను మెచ్చుకున్నవారే నాకుల ప్రస్తావన తెచ్చారని వాపోయారు, ఎంత గొప్ప వారినైనా ఈ దేశం కులంతోనే కదా లెక్కలేసింది. జాషువా తన సాహిత్యం లో ఒక్క కులమతాల వికృతాలే కాదు సమాజంలో పాతుకుని పోయిన అశాస్త్రీయ, సనాతన మూఢత్వాలు, రాజకీయాలపై కూడా ఎన్నో పద్యాలు సంధించాడు. సమాజ ప్రక్షాళనకు ఎంతో కృషి చేశాడు. ' ప్రతిమల పెండ్లి చేయుటకు వందలు వేలు ఖర్చు పెడతారే గాని పేదలకింత మెతుకులు విదిల్చరంటూ, 33 కోట్ల మంది దేవతలున్న ఈ దేశంలో ఏ దేవుడూ అన్నార్తుల ఆకలిని తీర్చలేదని అంటాడు. లెనిన్ మార్క్సిజాన్ని సమర్థించేలా సోషలిజం గుర్తుకు వచ్చేలా.. 'నూతన సామ్యవాదం ఆవిర్భవించిందని' అంటూనే మరోవైపు సామ్రాజ్యవాద దోపిడీని నిరసిస్తూ.. 'సకల కార్మిక సమాజముల జీవిత కథ నకము లాలించు కర్ణములు నావి' అంటూనే, తానొక స్వతంత్ర వ్యక్తిత్వం ఉన్న కవిగా దర్శనమిస్తాడు ఇలా.. 'ధనము ధాన్యంబు నొకని పెత్తనం కింద కట్టుబడి వ్యర్థముగా తుప్పు పట్టరాదు' ఈ మాట నేటి భారతీయ ఆర్థిక వ్యవస్థకొక చెంపపెట్టు. కుల సంఘాల నాయకుల గురించి కూడా ఎంతో నిక్కచ్చిగా ఇలా చెబుతాడు ' శాసనసభలలో సభ్యతా పదవికై వింత సంస్థల స్థాపించు వారు కేలాను సారంబుగా తొండలబోలు మాటి మాటికి రంగులు మార్చు వారు' అంటూ సమకాలిన రాజకీయాలు తెలియజేస్తూనే 'చేతులెత్తుడన్న చేతులెత్తిడి వారు నిలువుడన్న లేచి నిలుచు వారు సుభయ సభలలో నుందు రచట' అంటూ సూటిగా చెప్పిన మాటలు నేటికీ ఆయా వర్గాలకు వర్తిస్తాయి. సమాజంపట్ల కూడా జాషువా ఎంతో సంస్కారవంతంగా, దూరదృష్టితో బాధ్యతగా ఇలా చెబుతాడు..' తల్లిదండ్రులు ఎప్పుడు బిడ్డలకు నేర్పగరాదు కుల గోత్రముల వారి గొప్పతనం చదివింపగరాదు పాఠశాలలలోన వర్గాల గొడవ రచయింపగా రాదు రచయితలు శాశ్వత దాస్యంబు నిలుప కథానికములు" ఈ పద్యం దేశానికి ఒక దిక్సూచి పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఇల్లు, పాఠశాల, రచయితలు ఈ విలువలు పాటిస్తే తప్పకుండా ఆదర్శవంతమైన సమాజం ఏర్పడుతుందని భావిస్తున్నాడు. జాషువా ఆస్తికుడూ, నాస్తికుడనీ చెప్పలేము కానీ సందర్భానుసారంగా కనిపించని అన్ని మతాల దేవుళ్ళను ఇలా ప్రశ్నిస్తాడు 'కనపడవు ఏమిరా జగత్ కల్పన చేసిన గారడీడా నీ ఉనికి వల్ల రూపము తెలియకున్నది అల్లావో మరియా తనుజుడవో యజ్ఞా కుండలో శాంపిల్ల స్వామివో బుద్ధ దైవతమవో" అంటూ, తాను అన్ని మతాల సారములను గ్రహించాడు గనుకనే ఇంత నిక్కచ్చిగా దేవుళ్లందరినీ ప్రశ్నించగలిగాడు. 'మతపిచ్చి గాని వర్ణోన్నత గాని స్వార్థ చింతనము గాని నా కృతులందు ఉండదు' అని తన వ్యక్తిత్వాన్ని చెప్పుకున్నాడు. జాషువా సామాజిక అంతరాలే కాదు స్వజన ఉపకులాంతరాల విభజననూ విడిచి పెట్టలేదు ... సోదరులనబడే మాలా మాదిగలు వారి దేవుళ్ల గురించి అంతర్గత అంతరాల గురించి ఎంతో ఆవేదనతో వివరిస్తాడు. 'కలదమ్మ ప్రణం అంటరాని తన మాకర్ణింపు మీ ఇండియా పొలమందుం గల మాల మాదిగలకు భూతేషుడే గాదు కృష్ణుని నిరసించు దైవములు క్రీస్తుల్ మస్తుగా పుట్టినన్ కలపన్నేరరు రెండు జాతులను వక్కాణింప సిగ్గయ్యేడిన్" 'కుల మతంలోన వకింత మాట పొత్తే గానీ పొత్తు లేదు మాకు పొరుగు లేదు సిగ్గువిడిచి హెచ్చుతగ్గుల కోసమై తన్నుకుంటూ మాకుతప్పలేదు.. ..ఉభయలము క్రైస్తవ మతాన దిగి నాము సోదరత గిట్టుబాటుగా లేదు మాకు.. జగత్ పాలక మత బోధనలేల ప్రార్థనలేల.. ఈ పద్యాలలో జాషువా ఆవేదన ఒక్కసారి మనం గుర్తు చేసుకుని స్వీయ వైఫల్యాలు సరిదిద్దుకుని అయిదు వ్రేళ్ళు కలిస్తే, ఒక పిడికిలిగా మారితే ఆ నాలుగు గోడలను బద్దలు చేస్తాయని చెప్పాడు. భారతీయ మతాలలో కులాల గురించి పరిశీలిస్తే 'ఎనీ రిలీజియన్ ఇన్ ఇండియ ఈస్ నథింగ్ బట్ ఇండియన్ హిందూయిజం' అనేది గుర్తొస్తుంది, భారతదేశంలో కులప్రాతిపదికనే ఏ మతమైన, ఈదేశంలో కులసమానత్వం రావచ్చునేమో గాని కులనిర్మూలన గానీ, కుల రహితదేశంగా గానీ మారడం అసాధ్యం అనేది భగ్నసత్యం. జాషువా తన జీవితానుభవంలో ఏ మతాన్ని విశ్వసించి దగ్గరైందిలేదు, మానవత్వం సమానత్వం లేని ఏ మతాన్ని ప్రశ్నించకుండా వదిలిపెట్టనూ లేదు, అందుకే జాషువా గొప్ప మానవతావాది, సమాజ ప్రేమికుడు. 'మనిషిని పసరము కన్నా హీనంగా' చూసే ఏ మతంపట్ల జాషువాకు గౌరవం లేదు. మనిషి తర్వాతే మతం అని విశ్వసించిన గొప్పకవి, ఆ కవిలో మరో 'గొప్ప మనిషి' ఉన్నాడు, అతడే 'విశ్వనరుడ నేను' అంటూ తనను తానే లోకానికి ప్రకటించారు. అట్లాగే మంచి కవి ఎవరనేది కూడాచెప్పాడు .. 'రాజు జీవించే రాతి విగ్రహముల యందు సుకవి జీవించు ప్రజల నాలుకల పైన", అన్నాడు, తెలుగు సాహితీ రంగంలో తనకూ స్థానం ఉందంటూ "తెలుగు వాఙ్మయలక్ష్మి కలికి దేహమునందు కలదు నా నిర్మాణ కలవ కొంత సకలాంధ్ర కవికోటి జాబితా లోపల నా నామమునకు స్థానం గలదు"అంటాడు. జాషువ తన జీవిత కాలంలో ధిక్కారకవిత్వంతోనే, మెప్పించి, సత్కారాలెన్నో పొంది "సువర్ణ కవి"గా స్ఫూర్తినిచ్చారు. 24-07-1971 ఉదయం ఏడు గంటలకే, తన ఆఖరు శ్వాసలో 'గజ్జె గదిలించు వాడు రంగస్థలంబునకు' కదిలిపోయే ఆ కమ్మని కలము మూగబోయి, ప్రజల నాలుకలపై నర్తిస్తూ సుకవిగా జీవిస్తూ... "సనాతన సాహితీ సరిహద్దులున్ దాటి/పండితమేథో వద నిశీదిని చీల్చుకుని/ అభ్యుదయాక్షరశ్మితంబై కలమున్ చేబట్టి/ అబ్బురపరచెన్ గబ్బిల కావ్యంబై విశ్వనరుడు "!!28-09-2023న అనంతపురములో "మహాకవి గుఱ్ఱంజాషువా విగ్రహ పునఃప్రతిష్ఠ మరియు జయంతి" వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ వారికి, సాహితీ అభిమాన సమాజానికి 'అంతర్జాతీయ గుర్తింపు పొందినసంస్థ- "పద్మభూషణ్ గుఱ్ఱంజాషువా స్మారక కళాపరిషత్ " తరపున అంతర్జాతీయ ఫౌండర్ చైర్మన్ డా. పెద్దిటి యోహాను, జాతీయ గౌరవాధ్యక్షులు డా.రంగిశెట్టి రమేష్, జాతీయ కన్వినర్ దానన్నగారి కృష్ణమూర్తిలు, శుభాకాంక్షలు తెలుపుతూ...ఈ వ్యాసం అంకితం!!

**దానన్నగారికృష్ణమూర్తి**

## కర్షకుడే కర్మయోగి..



స్వేద బిందువులను వేదమంత్రాలు చేసి
స్వర్గధామము వంటి వ్యవసాయ క్షేత్రంలో
సస్య యాగము చేసి సేద్యాలు సృష్టించి
సర్వమానవాళికీ నైవేద్యమర్పించు
సత్య కర్మయోగీ నిత్య కష్టజీవీ
క్షేత్ర కృషీవలుడూ కర్షకుడే.
అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలిచి
మన్ననలనొందాల్సిన ప్రభుత్వం, నేడు
కాసులుమేసే కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ
మోయలేని కాడిని మెడపైన మోపి
రైతన్నల వెన్నువిరిచి
వెట్టిలోకి నెట్టే చట్టాలు చేస్తే
కడుపురగిలిన కష్టజీవులు,
కలతచెంది, కదందొక్కి,
నిద్రాహారాలు మాని నినదిస్తున్నా,
చలిశరాఘాతాలకు బలౌతున్నా,
చలనంలేక శయనిస్తున్న సర్కారు కళ్ళు
తెరిపించాలని, సమ్మె శూలమెత్తిన
కర్షకయోధులను కాపాడుకుందాం.
కాసులకూ కష్టానికీ శ్రమకూ
దోపిడీకిజరిగే కురుక్షేత్రంలో ధర్మాన్ని
గెలిపిద్దాం..

**తాతపూడి రవీంద్రనాథ్ టాగోర్**

## గగన అర్ధాంగి

నిన్ను ఆకాశమంత
ఎత్తేస్తున్నారని
సంబర పడిపోకోయ్ !
కాసింత భూమ్మీద స్వేచ్ఛగా
నడవనివ్వమనిజి
ఏకరువు పెడుతూనే వుంటిరీ
ప్రాతినిధ్య శాతాల లెక్కల పద్దుల్ని
తెరపైకి తెచ్చేసి
చప్పట్లు చరుచుకుంటున్నరు చూడు
ఆకలి గొన్న కాడ
నూకలు చల్లడం
మహా క్రూర ఎత్తుగడ సుమా!
మాన, ప్రాణ భద్రతల్ని వొదిలి
విలువల వలువలూడ్చి
కళ్ళప్పగించే వీళ్లంతా
ఎప్పుడో ఇంకెప్పుడో
బ్రహ్మరథం పట్టేస్తామనీ
కళ్లముందే కళ్లుగప్పి
మీ అతివలందరికీ
మంగళ హారతి
ఇస్తున్నారు చూడు
ఏ నినాదం వెనుక
ఏ లబ్ధి దాగుందో గమనించండీ
మోసపోవడం
ఆనవాయితీ అనుకొని
గాల్లో గోపురాలు కట్టెయ్యకండే...
మీ నక్క జిత్తులు
పసిగడితే మాత్రం
వాళ్లంతా అదే వాళ్లంతా
ఎర్రబడే గగనానికి
అర్ధాంగులే...!

**- డాక్టర్ కటుకోర్ఖ్వల రమేష్**

# వైసీపీ ఎమ్మెల్యేల్లో టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

అయితే, సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేల్లో టెన్షన్ పుట్టిస్తున్నాయి. టికెట్లు రాని వారు బాధపడొద్దంటూ సీఎం జగన్ చెప్పడం వైసీపీ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ సారి టికెట్లు ఎవరికి దక్కవంటూ బేరీజు వేసుకుంటున్నారు. సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తామని సీఎం జగన్ చెప్పిన నేపథ్యంలో దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న ఆలోచనలో కొంతమంది ఎమ్మెల్యేలు ఉన్నట్లు సమాచారం.. అయితే, ముందుగా కొంతమంది ఎమ్మెల్యేల రిపోర్ట్ వచ్చినట్లు ప్రచారం జరిగింది.. అదే జరిగితే.. దాదాపు 10 నుంచి 20కి పైగా స్థానాల్లో మార్పులు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. జనంలో నేతలు ఎంతమేరకు తిరుగుతున్నారో సర్వేలు కూడా చేయిస్తున్నారు సీఎం జగన్.. ఈ నేపథ్యంలో తమకు సీటు దక్కకున్నా.. సముచిత స్థానం కల్పిస్తానన్న సీఎం జగన్ వ్యాఖ్యలను కూడా కొందరు పరిగణలోకి తీసుకుంటున్నట్లు సమాచారం.. ఒకవేళ ఈసారి ఎన్నికల్లో సీటు దక్కకపోతే.. నామినేటెడ్ పోస్టులైనా దక్కుతాయన్న ఆశలో ఉన్నట్లు తెలుస్తోంది. సర్వేలు ఫైనల్ స్టేజ్‌లో ఉండటంతో ప్రజల్లోకి వెళ్లి.. మళ్లీ మెప్పును పొందాలని కొందరు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా వైసీపీ ఎమ్మెల్యేల్లో ఎవరికీ మోదం.. ఎవరికీ ఖేదం .. త్వరలో సీఎం జగన్ ఏం తెలుస్తారనేది.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇంకా విబేధాలున్న నియోజకవర్గాలపై కూడా జగన్ ఫోకస్ పెట్టారు. ఎమ్మెల్యేలకు.. స్థానిక నేతలతో విబేధాలొద్దంటూ సూచించారు. అందరం ఒకటే కుటుంబమన్న జగన్.. నియోజకవర్గల్లో సమస్యలు ఆరునెలల్లో పరిష్కరించుకోవాలంటూ జగన్ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ విబేధాలు పరిష్కరించుకోకుండా.. అలానే ముందుకెళ్లే వారికి సీటివ్వడం కష్టమేనంటూ పార్టీ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కొన్ని నెలల్లో ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.. ఈ క్రమంలో ఎమ్మెల్యేలను మోటివేట్ చేయడం కోసం జగన్ ప్రత్యేకంగా సమావేశం అవుతున్నారు. అంతకుముందు కూడా వైనాట్ 175 స్లోగన్ ఇచ్చిన సీఎం జగన్ ఇప్పుడు అదే నినాదాన్ని మరోసారి రిపీట్ చేయడంతోపాటు.. వై ఏపీ నీడ్స్ జగన్ అంటూ ప్రజల్లోకి వెళ్లాలంటూ సూచించారు. అయితే, ఎన్నికలకు చాలా సమయం ఉండటంతో.. భవిష్యత్తు ప్రణాళికకు అనుగుణంగా.. ఏపీలోని అధికారపార్టీ వైసీపీ పావులు కదుపుతోంది.

## ఆ ఘటన కలచివేసింది

(మొదటి పేజీ తరువాయి)

బాలిక తల్లిదండ్రుల ఆవేదనను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. విజయనగరం జిల్లాలో తుగడ్డలో దళిత బాలికపై సామూహిక అత్యాచార ఘటన కలిచివేసింది. రాష్ట్రంలో ఆడబిడ్డల రక్షణ, శాంతి భద్రతల స్థితి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. ఆడబిడ్డలు, మహిళలకు రక్షణ కరువైందనే మాట వాస్తవం. మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించకుండా పోలీసుల చేతులను పాలకపక్షం కట్టివేస్తోంది" అని పవన్ కళ్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు.

## అర్హులైన వారందరికీ,ఇంటి స్థల పట్టాలు మంజూరు: బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



చీరాల, సెప్టెంబర్ 27, ప్రజాపాలన : చీరాల మండలంలో అర్హులైన వారందరికీ,ఇంటి స్థల పట్టాలు మంజూరు చేస్తామని, బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వెల్లడించారు. చీరాల మండల స్థాయి జగనన్న కు చెబుదాం కార్యక్రమం, చీరాల ఎన్.ఆర్.అండ్ పి.ఎం.హైస్కూల్ ఆవరణలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో, జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా నిర్వహణలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా బాపట్లజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ముఖ్యఅతిథిగా చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, ప్రత్యేక అతిథిగా జాయిం ట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్, గౌరవఅతిథిగా వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చీరాల మండలంలో ఇంటి స్థలాల కోసం, అర్జీ లు ఎక్కువగా వస్తున్నాయన్నారు. చీరాల మండలంలో భూ సేకరణ చేపట్టి, ప్రజలకు త్వరలో ఇంటి పట్టాలు ఇస్తామన్నా రు. గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని, అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు. జగనన్నకు చెబుదాం అర్జీలను పరిష్కరించడంలో, చీరాల మండలం ముందు ఉందని, అధికారులను అభినందించారు. జగనన్నకు చెబుదాం అర్జీలను, గడువు లోగా పరిష్కరించడానికి, చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు, పేటిఎం మిషన్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్, జాయింట్ కలెక్టర్ సిహెచ్.శ్రీధర్, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారిణి సరోజిని, డి.పి.ఓ రాం బాబు, డ్వామా పి.డి శంకర్ నాయక్ , డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జె.డి హను మంతరావు, మత్స్యశాఖ జె.డి సురేష్, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, తహసీల్దార్ ప్రభాకర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు బిల్లుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం: సిపిఐ, సిపిఎం వామ పక్షాలు

పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 27 (ప్రజా పాలన ప్రతిని ధి.): రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దొడ్డిదారిన కరెంటు బిల్లుల పేరుతో రాష్ట్ర ప్రజలను దారిదోపిడి చేస్తున్నదని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ లు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలకు వ్యతిరేకంగా కలెక్టరేట్ల వద్ద వామ పక్షాల రాష్ట్రవ్యాప్త ధర్నా పిలుపుమేరకు బుధవారం నాడు పల్నాడు జిల్లా సిపిఐ సిపిఎం వామపక్షాల ఆధ్వర్యంలో నరసరావుపేట లోని గాంధీ పార్కు వద్ద నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే ఆనాటికున్న కరెంటు బిల్లులను ఇంకా తగ్గిస్తానని కరెంటు చార్జీలు పెంచబోమని ప్రజలను నమ్మించి ఒక్కసారి అధికారం ఇవ్వండి అని అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలపై ఎడాపెడ సర్దుబాటు చార్జీలు కస్టమర్ జార్జిలు ఫిక్స్డ్ చార్జీలు ట్రూ అప్ ఛార్జీలు సర్వీస్ ఛార్జీలు ఈ విధంగా అనేక ఛార్జీల పేరుతో ప్రజలపై కరెంటు భారాలు విపరీతంగా మోపి ఎడాపెడా కరెంటు బిల్లుల పేరుతో ప్రజలను దారిదోపిడి చేసే విధంగా పీల్చి పిప్పి చేస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు రాష్ట్రంలో విద్యుత్ కోతలు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని గ్రామీణ ప్రాంతాలలో పగలు కరెంటు ఉండదు రాత్రులందు నాలుగైదు గంటల తరబడి కరెంటు తీసివేస్తున్నారని గ్రామీణ పట్టణ ప్రజలు అల్లాడుతున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఈ ట్రూ అప్ సర్దుబాటు కరెంటు చార్జీల పేరుతో ప్రజల వద్ద




వేలకోట్ల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తుందని వారు తీవ్రంగా దుయ్యబట్టారు అంతేకాక గ్రామీణ ప్రాంతాలలో రైతాంగం ఉచితంగా మీటర్లు లేకుండా గత ప్రభుత్వాలు ఇచ్చిన ఉచిత కరెంటు వాడుకుంటుంటే జగన్మోహన్ రెడ్డి గారు రైతుల మోటార్లకు మీటర్లు పెట్టి రైతులపై కూడా విద్యుత్ భారాలు వేయాలని మోటార్లకు మీటర్లు బిగించే కార్యక్రమం మొదలు పెడుతున్నారని దీనిని రైతాంగం మొత్తం రైతు సంఘాల ఆధ్వర్యంలో తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు గతంలో మూడేళ్లకు నాలుగేళ్లకు కరెంటు చార్జీలు పెరిగేవి ఇప్పుడు ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి ప్రతినెలా పెరుగుతున్న వంట గ్యాస్ లాగానే కరెంటు చార్జీలు కూడా ఫిక్సెడ్ చార్జీలు కస్టమర్ చార్జీలు విద్యుత్ సుంకం సర్దుబాటు చార్జీల పేరుతో రైతాంగం వద్ద కూడా వసూలు చేయుడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది ప్రపంచంలో ఎక్కడైనా ఏ దేశంలోనైనా టెక్నాలజీ పెరిగే కొద్దీ కరెంటు చార్జీలు తగ్గుతాయి కానీ మనదేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కరెంటు చార్జీలు విపరీతంగా వసూలు చేస్తున్నారు దీనిని ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకించాలని వామపక్షాలు కోరుతున్నాయి బాగా ఆదాయం ఉన్న విద్యుత్ రంగాన్ని కూడా కార్పొరేట్ కంపెనీలైన అంబానీ ఆదానీలకు ప్రైవేట్ పరం చేసి వారి గుప్పెట్లో పెట్టాలని నరేంద్ర మోడీ చూస్తుంటే దానికి జీ హుజూర్ అంటూ మన జగన్ గారు వంత పాడుతున్నారని వారు తీవ్రంగా విమర్శించారు కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ రాజకీయ అవినీతిపరులు కార్పొరేట్లు కుమ్మక్కైపోయి రెండు మూడు రూపాయలు కొనాల్సిన యూనిట్ కరెంటును 10 నుండి 20 రూపాయల వరకు కొంటున్నారు ఇందులో భారీ ఎత్తున అవినీతి కుంభకోణం చోటు చేసుకుంటుంది ఇటీవలే మన రాష్ట్ర ప్రభుత్వం హిందుజా కంపెనీకి 1200 కోట్ల రూపాయలు అప్పనంగా చెల్లించారు దాంట్లో మన రాష్ట్ర ప్రభుత్వ పెద్దల వాటా ఎంతో ప్రజలకు అర్థం కావాలి ఇప్పుడు మరలా ప్రతి ఇంటికి వ్యాపార సముదాయాల ప్రతి షాపుకు స్మార్ట్ మీటర్లు బిగించబోతున్నారు ప్రతి కనెక్షన్ కు 13 వేల రూపాయల వరకు ఉంటుంది దీని కాంట్రాక్టును ఆదాని కంపెనీకి ఇస్తున్నారు ఈ మొత్తం ప్రజలే చెల్లించాలి ఒకసారి కట్టమంటే ప్రజలు తిరగబడతారని నెలకు 150 రూపాయల నుండి వాయిదాల పద్ధతిలో పది సంవత్సరాలు పాటు ప్రజల వద్ద వసూలు చేయడానికి స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోంది ఈ మీటర్లు వస్తే చిన్న చిన్న బిల్లులు కూడా రీడింగ్ లోకి వస్తాయి ముందు డబ్బు చెల్లించి సెల్ ఫోన్ మాదిరిగా ప్రీపెయిడ్ పద్ధతి వస్తుంది ఏ గంట ఎంత కరెంటు వాడేమో లెక్క తెలుస్తుంది డిమాండ్ ను బట్టి గంట గంటకు ఒక రేటు ప్రభుత్వం నిర్ణయిస్తుంది మనం రీఛార్జి చేసిన కూడా మనకు తెలియకుండా ఏ నిమిషానైనా కరెంటు ఆగిపోవచ్చు అప్పుడు మరలా మనమందరం కరెంట్ ఆఫీసుల చుట్టూ తిరగాలి ఇదంతా ప్రజలకు కష్టతరం భారంగాను మారిపోతుంది దీనిని రాష్ట్ర ప్రజలందరూ ఏకీకృతంగా తీవ్రంగా వ్యతిరేకించి ఉద్యమ బాట పట్టవలసిన అవసరం ఉందని వాము పక్షాలు తెలియజేస్తున్నాయి గతంలో కరెంటు చార్జీలకు వ్యతిరేకంగా హైదరాబాదులో తీవ్రమైన ఉద్యమాలు నిర్వహించాము. దాని ఫలితంగా పది సంవత్సరాలు పాటు కరెంటు చార్జీలు పెరగ లేదు దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రజలు ఈ రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గ విధానాలపై కరెంటు చార్జీలకు వ్యతిరేకంగా ప్రభుత్వం విపరీతంగా పెంచుతున్న ఇంటి పన్ను నీటి పన్ను చెత్త పన్ను బస్సు చార్జీలు కరెంటు చార్జీలు పన్నుల బస్సు చార్జీల పెంపుదల విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై జరుపుతున్న ఈ ఆర్థిక దోపిడీ విధానాలపై పోరాటాలకు సిద్ధమవుదాం ప్రశ్నించిన వారిని అక్రమంగా రెస్టులు చేస్తూ ఎదిరించిన వారిని తనకు పోటీగా ఉన్న వారిని రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులను అలాగే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని వామ పక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశాయి ట్రూ అప్ చార్జీలు సర్దుబాటు చార్జీల పేరుతో కస్టమర్ చార్జీల పేరుతో దుర్మార్గంగా వసూలు చేస్తున్న కరెంటు విధానాలపై స్మార్ట్ మీటర్ల విధానాలపై వైసీపీ ప్రజాప్రతినిధులను నిలదీయండి వీధి వీధినా నిరసించండని వామపక్షాల నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ముందుగా పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ ఆఫీస్ వద్దకు వెళ్లి ఇన్చార్జి %ణ=ూ% అధికారికి మెమొరాండం ఇచ్చి అచ్చట మాట్లాడారు మాట్లాడిన వారిలో రైతు సంఘం నాయకులు టి ఆంజనేయులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు రైతు సంఘం నాయకులు రాధాకృష్ణ, గోపాల్ రావు, సిపిఎం జిల్లా నాయకులు లక్ష్మీ శ్వర రెడ్డి, ఆంజనేయ నాయక్, శివకుమారి, సిలార్, ఎం సి పి ఐ నాయకులు రెడ్ భాష, సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి భూదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు ఉలవలపూడి రాము, నరసరావుపేట సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీహర్ష, ఏఐఎస్ఎఫ్ నాయకులు వాగ్య నాయక్, సిపిఐ చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్చార్జి కార్యదర్శి సుబ్బాయమ్మ, ఏఐటీయూసీ నాయకులు రామారావు, రైతు సంఘం నాయకులు బాబురావు, ఎఐటియుసి నాయకులు వందనం, సిపిఐ వెంకటేశ్వర్లు, పేరు పోగు మార్కు, షేక్ మస్తాన్, సాంబయ్య, ఫిరోజ్ తదితర నేతలు పాల్గొని ప్రసంగించారు.

## ఎమ్మెల్యే బలరామ్,వైసిపి ఇన్చార్జి వెంకటేష్‌లకు జీవితాంతం రుణపడి ఉంటా.- వైసిపి చీరాలమండల నూతనఅధ్యక్షులు ఆసోది అంకాళ రెడ్డి



చీరాల, సెప్టెంబర్ 27, ప్రజాపాలన : చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ లకు, జీవితాంతం రుణపడి ఉంటానని, వైఎస్సార్ సిపి చీరాల మండలం నూతన అధ్యక్షులుగా నియమితులైన ఆసోది అంకాళ రెడ్డి స్పష్టం చేశారు. వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం.వెంకటేష్ బాబు ని, మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అంద జేసి ఘనంగా సన్మానించి, తనను అధ్యక్షులుగా నియమించేందుకు సహకరించినందుకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సిపి చీరాలమండలం నూతన అధ్యక్షులు ఆసోది అంకాళ రెడ్డి మాట్లాడుతూ,ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యపడుతుందని, వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారని, చీరాల నియోజకవర్గ అభివృద్ధికి, ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లు అహర్నిశలు శ్రమిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. తనపై నమ్మకంతో, తనను వైఎస్సార్ సిపి చీరాల మండల అధ్య క్షులుగా నియమించేందుకు, సహాయ సహకారాలు అందించిన బలరామ్, వెంకటేష్ లకు రుణపడి ఉంటానన్నారు. 2024 ఎన్నికలలో అత్య ధిక మెజారిటీతో కరణం వెంకటేష్ ని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు, అంకితభావంతో కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. అలాగే పార్టీని క్షేత్రస్థాయి నుండి, మరింత బలోపేతం చేయడానికి, అహర్నిశలు శ్రమిస్తానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, తన పదవికి మరింత గౌరవం పెంచేలా, కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్‌లు..వృత్తి నైపుణ్య కేంద్రాలుగా మారాలి: పర్చూరు డివిజనల్ ఉప విద్యాశాఖాధికారి ఆర్.శ్రీనివాసరావు



చీరాల, సెప్టెంబర్ 27, ప్రజాపాలన : నిత్యం వెలుగుతున్న కొవ్వొత్తి మాత్రమే, ఇతరులకు వెలుగులు పంచుతుందని, అలాగే ఉపాధ్యాయు లు కూడా ఉత్తమంగా ఎదగాలంటే, నిరంతరం వారి అనుభవాలను ఇతరులతో పంచు కోవాలని, పర్చూరు డివిజనల్ ఉప విద్యాశాఖాధికారి ఆర్.శ్రీనివాసరావు అన్నారు. వేటపాలెం మండలం కొత్తపేట ఉన్నత పాఠశాలలో, సైన్స్ సబ్జెక్టు కాంప్లెక్స్‌ని, డిప్యూటీఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సందేహాలను ఇతరులద్వారా నివృత్తి చేసుకోవాలని,దీనికి స్కూల్‌కాంప్లెక్స్‌లు (పాఠశాల సము దాయాలు) ఎంతో దోహదపడతాయన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయుడు పాఠ్యాంశాలను వివరించడం మాత్రమేకాకుండా, విద్యార్థులు అభ్య సన ఫలితాలను సాధించే విధంగా, బోధన సాగించాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణకు, సమగ్ర శిక్షా రాష్ట్ర పదాధికారులు పటిష్ట చర్యలు చేపట్టారన్నారు. పాఠశాల నిర్వహణలో ఎదురయ్యే విద్యావిషయక, ఇతర సమస్యలకు పరిష్కార వేదికగా స్కూల్ కాంప్లెక్స్ లు ఉండాలని, ఉపాధ్యాయులు వారి బోధనా అనుభవాలు, వినూత్న బోధన పద్ధతులను,పరస్పరం పంచుకునే వేదికగా ఉండాలని కోరారు. వారి బోధనా పటిమను పెంచేవిగా ఉండాలని, నిరంతరం విద్యావిషయక సహకారం అందించాలన్నారు. గుణాత్మక విద్యను పెంపొందించాలని, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెంచడం, డ్రాపౌట్లు తగ్గించాలని, పాఠశాల అభివృద్ధిలో, సమాజ భాగస్వామ్యం పెంపొందించాలని కోరారు. స్కూల్ కాంప్లెక్స్‌ల నిర్వహణకు అనువైన, డిజిటల్ ఎక్విప్‌మెంట్, ఇంటర్నెట్‌సదుపాయం ఉండే భవనం చూసుకోవాలని సూచించారు. రిఫరె న్స్ పుస్తకాలతో కూడిన లైబ్రరీ ఉండాలని, సమావేశాల్లో ఒక ఉపాధ్యాయుడు మాదిరి పాఠాన్ని బోధించాలని,అనంతరం దానిపై అర్థవంతమై న చర్చ జరగాలన్నారు. శాశ్వత టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్‌ఎం) తయారు చేసుకోవాలని, తప్పనిసరైతే కొనుగోలు చేయాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ లలో టీఎల్‌ఎం మేళాలు, వైజ్ఞానిక ప్రదర్శనలు కూడా నిర్వహించాలన్నారు. అన్ని తరగతుల పాఠ్య పుస్తకాలు, కాంప్లెక్స్‌లో అందుబాటులో ఉంచుకోవాలని,ఉదయం 9నుండి సాయంత్రం 5 గంటల45 నిముషాల వరకు, స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించా లన్నారు. వీటిని సీఆర్‌పీలు తప్పనిసరిగా డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. చర్చలు అర్థవంతంగా జరగాలని, స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు మొక్కుబడిగా కాకుండా, ఉపాధ్యాయులు బోధనాభ్యసన పద్ధతులను, మెరుగుపరచుకునే విధంగా నిర్వహించాలని కోరారు. వృత్తి నైపుణ్యాల ను పెంపొందించుకునేందుకు, వేదికగా నిలవాలని ఎస్‌సీఈఆర్‌టీ షెడ్యూల్ ప్రకారం వీటిని నిర్వహించాలన్నారు. బోధానాభ్యసన పద్ధతుల పై, విషయ నిపుణత కలిగిన ఉపాధ్యాయులు, సాధ్యమైనంత ఎక్కువ సమయం, అర్థవంతమైన చర్చ సాగించాలని సూచించారు. అందుకు తగిన వాతావరణాన్ని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు, సెక్రటరీలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో గుర్తించిన మంచి అంశాలను, ఇతర పాఠశాలల్లో కూడా, అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో విద్యాభివృద్ధికి, బోధనాభ్యసన పద్ధతుల పెంపునకు సూచనలు, సల హాలు ఇవ్వాలని ఉపాధ్యాయులకి సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ అధ్యక్షులు గుమ్మా శ్రీనివాసరావు, కార్యదర్శి కె.నాగేంద్రరావు, రిసో ర్స్ పర్సన్ పవని భానుచంద్రమూర్తి, సీఆర్పీ బత్తుల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి ఎమ్మెల్యే పెళ్లి కానుక



తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియోజక వర్గంలో జరుగుతున్న పెళ్లిళ్లకు తన సొంత నిధులతో పెళ్లి కానుకను అందిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం పాకాల మండలం, పాకాల పంచాయతీ, కరింతుల్లబాద్ లో నివాసం ఉంటున్న వధూ వరులకు కౌసర్ వెడ్స్ ఆఫ్రోజ్ 30/09/2023 వ తేదీన పెళ్లి సందర్భంగా, నల్లపూసల దండ, వెండి మెట్టెలు వధూవరులకు బట్టలు మరియు గ్రీటింగ్ కార్డ్ ఎమ్మెల్యే గారు పంపించడం జరిగింది. ఈ పెళ్లి కానుకను పాకాల మండల బీసీ సెల్ అధ్యక్షులు మధుబాబు, ఎంపిటిసి సురేఖ, పాకాల మండల వాణిజ్య భాగం అధ్యక్షులు మురళీకృష్ణ పాకాల 2 సచివాలయం అధ్యక్షులు సుధాకర్ సచివాలయం కన్వీనర్ చంద్రశేఖర్ పాకాల డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నిత్యానంద, క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు అంతోని, సచివాలయం 2 యూత్ ప్రెసిడెంట్ జి రాజా, మరియు గ్రామపెద్దలు పెళ్లికూతురు తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు శిర్లపాలెం విద్యార్థిని ఎంపిక



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 27: ఆనంద్ పురం రాష్ట్ర స్థాయిఖో ఖో పోటీలకు ఆనందపురం మండలం సిర్లపాలెం జడ్పీ హైస్కూల్ 8వ తరగతివిద్యార్థిని పోతల వాగ్దేవి ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బి సత్యం తెలిపారుఇటీవల ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో ముండల స్థాయిలో జరిగిన ఖో-ఖో పోటీలలో సిర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు. ప్రథమ స్థానం సాధించి భీమిలి నియోజకవర్గం స్థాయిలో జరిగిన పో టీలతో కూడా ప్రథమ స్థానం సాధించి ఈనెల 25 న లంకెలపాలెం జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో 15 నియోజక వర్గాల జట్లు పాల్గొన్నారుఅందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. భీమిలి నియోజక వర్గం తరుపున రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొనబోయే విశాఖ జిల్లా జట్టుకు శిర్ల పాలెం విద్యార్థిని అయిన పోతల వాగ్దేవి ఎంపిక కాబడినదనీ న్యాయామ ఉపాధ్యాయులు బి. సత్యం తెలియ జేశారు. ఎంపికైన విద్యార్థిన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయని జి. శారద పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ బి. పైడినాయుడు , సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు. భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ సినగం అప్పలరాజు, గ్రామ పెద్దలు సాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## మిస్ అండ్ మిస్సెస్ ఆంధ్రప్రదేశ్ 2023



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : మహిళా మణుల ప్రతిభా పాటవాలను వెలికితీసే విధంగా ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా మిస్ అండ్ మిస్సెస్ ఆంధ్రప్రదేశ్ 2023 కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లు మిస్ అండ్ మిస్సెస్ ఆర్గనైజర్ సతీష్ అద్దాల తెలిపారు.పోటీలకు ఏవిధమైన రుసుము లేదని రిజిస్ట్రేషన్ కావాలనుకునే ఔత్సాహికులు ఇన్స్టాగ్రామ్ లో మిస్ అండ్ మిస్సెస్ ఆంధ్రప్రదేశ్ పేజీ ఫాలో అయ్యి రిజిస్టర్ కావొచ్చు అని చెప్పారు.అక్టోబర్ 18 న హోటల్ హయత్ లో గ్రాండ్ ఫినాలే జరుగుతుందని పేర్కొన్నా రు.బందరు రోడ్డులోని బిఎన్ఆర్ గోల్డెన్ డైమండ్స్ షో రూమ్ నందు బి.ఎన్ ఆర్ గోల్డ్ సతీష్ అద్దాల నిర్వహించబోతున్న మిస్ అండ్ మిస్సెస్ ఆంధ్రప్రదేశ్ 2023 బ్రోచర్ లాంచ్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్గనైజర్ సతీష్ అద్దాల మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలానే ఈ సంవత్సరం కూడా మిస్ అండ్ మిస్సెస్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కావాలనుకునే ఔత్సాహికులు ఇన్స్టాగ్రామ్ లో మిస్ అండ్ మిస్సెస్ ఆంధ్రప్రదేశ్ పేజీ ఫాలో అయ్యి రిజిస్టర్ కావొచ్చు అని చెప్పారు. అక్టోబర్ 18 న హోటల్ హయత్ లో గ్రాండ్ ఫినాలే జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమనికి బిఎన్ఆర్ గోల్డ్ ఎంతో సహకారం అందించిందని తెలిపారు. ఫ్యాషన్ రంగం పై ఆసక్తి ఉన్నవారు మిస్ అండ్ మిస్సెస్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో రిజిస్టర్ అయ్యి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. విలేకరుల సమావేశం లో బి ఎన్ ఆర్ జ్యూయాలర్స్ డైరెక్టర్ సి హెచ్ రమేష్,ఫ్యాషన్ ఫైరీ శ్రావణి, వాహిద్ హబీబ్ సుభాన్ ,వరప్రసాద్,మాజీ మిసెస్ ఆంధ్రప్రదేశ్ నిఖితా భగవని, మాజీ మిసెస్ ఆంధ్రప్రదేశ్ ప్రియ తేజ తదితరులు పాల్గొన్నారు

## వై ఎన్. కళాశాలలో నవసైనిక్ శిక్షణా శిబిరం



నరసాపురం, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): స్థానిక వై.ఎన్ కళాశాలలో సెవెంత్ ఆంధ్రా నేవల్ యూనిట్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు ఆల్ ఇండియా నవ సైనిక్ శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. గత నాలుగురోజులుగా ఈ శిక్షణా శిబిరంలో నేవల్ కేడేట్స్ కు ఫైరింగ్, షిప్ మోడలింగ్, బోట్ పుల్లింగ్, సైలింగ్, సెమాఫోర్, రోప్ నాట్స్ వంటి అంశాలలో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణా శిబిరాన్ని గ్రూప్ కమాండర్ కాకినాడ విభాగానికి చెందిన కల్నల్ సవ్యసాచి డాష్ సందర్శించి కేడేట్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ సమైక్యత, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు కలిగిఉన్న కేడేట్స్ జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదుగుతారని అన్నారు. ఈ శిబిరంలో ఉన్న అన్ని అంశాలలోనూ తర్ఫీదు పొందినట్లయితే మీ జీవితంలో ఎక్కడైనా, ఎలాగైనా జీవించగల సత్తా, ధైర్యం మీకు లభిస్తాయని ప్రతీ ఒక్క కేడేట్ తప్పనిసరిగా శిక్షణను క్రమశిక్షణతో పూర్తి చేసినట్లైతే దాని ఫలాలు ఎలా ఉంటాయో మీ భవిష్యత్తులో కనిపిస్తాయని మీరంతా సమైక్యంగా, సంఘటితంగా ఉంటూ మన దేశ భవిష్యత్ కై కృషి చేయగలరనే ఆశ మిమ్మల్ని చూస్తుంటే నాకు కలుగుతుందని ఉద్ఘాటించారు. కేంప్ కమాండెంట్ జి. భరత్ భూషణ్ మాట్లాడుతూ నేవీ రంగం దేశ రక్షణలో ఒక భాగమని దానిలో మీరు నేవీ ఎన్.సి.సి. కేడేట్స్ గా చేరడం అభినందనీయమని ఈ శిబిరంలో ఇచ్చే శిక్షణా తరగతులలో శిక్షణను తీసుకున్న ప్రతీ విద్యార్థి తరువాత దేశ సేవలో ముందుంటారని ఆశిస్తున్నానని దీనికి ఉదాహరణ మీ కళాశాల లోని రంజిత్ డివిజన్ నుండి లోకేశ్ మరియు శ్రీను అనే కేడేట్స్ ఇటీవల జరిగిన ఆర్మీ ర్యాలీలో ఎంపిక కాబడి ఉద్యోగం పొందడం గర్వించదగిన విషయమని అన్నారు. ఈ శిబిరాన్ని డిప్యూటీ కేంప్ కమాండెంట్ హరిపీత్ సింగ్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ.పి.వి అప్పారావు, కళాశాల వైస్-ప్రిన్సిపల్స్ డాక్టర్.చింతపల్లి కనకారావు, బెజవాడ వెంకటరత్నం, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీ రామకృష్ణ, సబ్ లెఫ్టినెంట్ రమణ రామారావు, సబ్ లెఫ్టినెంట్ జి. సునీత, కళాశాల అధ్యాపకులు శిబిరాన్ని సందర్శించి కేడేట్స్ తో ఇంటరాక్ట్ అయ్యారు.

## తెలుగు యువత అర్ధనగ్న నిరసన



భీమవరం, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో బుధవారం భీమవరం నియోజకవర్గ తెలుగు యువత నాయకులు పాల్గొని అర్థనగ్న ప్రదర్శన నిర్వహించారు. ముందుగా నిరాహారదీక్షా శిబిరం వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు షేక్ వల్లి మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు పరిణామాల అనంతరం 19 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజానీకం, తెదేపా, జనసేన, సిపిఎం, సిపిఐ బ్లాక్ ఫార్వర్డ్ రాజకీయ పార్టీలు నిరాహార దీక్షలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నా జగన్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం సరికాదని నేటికైనా వారి తప్పును తెలుసుకొని చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబుపై అక్రమ కేసులలో ఈరోజు సిఐడి కోర్టులో బెయిల్ మరియు సుప్రీంకోర్టులో స్క్వాష్ పిటిషన్లపై తీర్పులు రానున్నాయని చంద్రబాబుకు న్యాయస్థానాల ద్వారా న్యాయం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపల్లి వెంకట్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు మాట్లాడుతూ టిడిపి యువనేత లోకేష్ యువగళ్ళం పాదయాత్రతో నిద్ర కరువైన జగన్ అక్రమ కేసులలో తెదేపా నాయకులు ఇరికించి ఎన్నికలలో లబ్ది పొందాలనుకోవడం అవివేకమన్నారు. ఈ నిరాహార దీక్షలో తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కాసాని రామాంజనేయులు, మండల యువత అధ్యక్షుడు కొయ్యలగడ్డ గణపతి, ఉపాధ్యక్షుడు వీరమల్లు వెంకట్, వీరవాసరం మండల యువత ఉపాధ్యక్షుడు గండి భూషణం, ప్రధాన కార్యదర్శి దూసనపూడి నరేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వీరవల్లి గణేష్, యువత నాయకులు వీరవల్లి భార్గవ్, కదలి విజయ ప్రసాద్, కదలి వెంకట్, చల్లబోయిన భూషణం, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు, కమిటీ సభ్యులు నేదునూరి గంగాధర్, నల్లం గంగాధర్, కాప అమరబాబు, గొలగాని దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు



మచిలీపట్నం సెప్టెంబర్ 27 ప్రజాపాలన :సాధారణ బదిలీలో భాగంగా కృష్ణా జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఈరోజు జిల్లా ఎస్పీ జాషువా ని మర్యాదపూర్వకంగా కలిసారు. గతంలో గుడివాడ సిసిఎస్ నందు విధులు నిర్వర్తిస్తున్న 2002వ సంవత్సరం బ్యాచ్ కు చెందిన సిహెచ్ సతీష్ కుమార్ చిలకలపూడి ఇన్స్పెక్టర్గా, 2009 సంవత్సరం బ్యాచ్కు చెందిన కే ఏసు బాబు ఏలూరు ఏసీబీ నుండి గుడివాడ రూరల్ ఇన్స్పెక్టర్గా, 2009వ సంవత్సరం బ్యాచ్ కు చెందిన టి.వి.రమా రావు కౌంటర్ ఇంటెలిజెన్స్ నుండి పెనమలూరు ఇన్స్పెక్టర్గా, 2007 సంవత్సరం కు చెందిన ఎల్ రమేష్ విజయవాడ సిసిఎస్ నుండి అవనిగడ్డ కు, 2002వ సంవత్సరం కు చెందిన సిహెచ్ నాగప్రసాద్ భీమవరం నుండి చల్లపల్లి ఇన్స్పెక్టర్గా, ఎస్ ఎల్ ఆర్ సోమేశ్వరరావు గారు స్పెషల్ బ్రాంచ్-2 ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లాలో నూతన పోస్టింగులు తీసుకున్న సబ్ ఇన్స్పెక్టర్లయిన 2014 సంవత్సరం బ్యాచ్కు చెందిన జీ రమేష్ తోట్లవల్లూరు నుండి పెనమలూరుకు, 2018 సంవత్సరం బ్యాచ్కు చెందిన పి విశ్వనాథ్ తోట్లవల్లూరు, 2012 సంవత్సరం బ్యాచ్కు చెందిన సిహెచ్ కిషోర్ చిలకలపూడి నుండి పమిడిముక్కలకు, ఎం.మాణిక్యమ్మ ఇనగుదురు పోలీస్ స్టేషన్ నుండి దిశా మహిళా పోలీస్ స్టేషన్ కు కేటాయించడం జరిగింది. వీరందరూ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ జాషువా మర్యాదపూర్వకంగా కలిశారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ నూతన ప్రదేశంలో నూతన బాధ్యతలను స్వీకరించి శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నేర నియంత్రణకు తమదైన పాత్రను పోషిస్తూ, అవినీతికి తావు లేకుండా అసాంఘిక శక్తులను అణిచివేయడంలో కీలకంగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని తెలిపారు.

### లోక్ సభ సబర్డినెట్ లెజిస్లేషన్ సమావేశంలో పాల్గొన్న చైర్మన్ వల్లభనేని బాలశౌరి



మచిలీపట్నం సెప్టెంబర్ 27 ప్రజాపాలన :బుధవారం స్వరాజ్ ద్వీపకల్పం ( హేవ్ లాక్) లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులతో జరిగిన లోక్ సభ సబర్డినెట్ లెజిస్లేషన్ సమావేశానికి అధ్యక్షత వహించి వారి విధి విధానాలను గురించి చర్చించిన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు మరియు లోక్ సభ సబర్డినెట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ వల్లభనేని బాలశౌరి .... ఈ సమావేశంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఓం ప్రకాష్ మిశ్రా, శ్రీ ప్రేమ్ అనూప్ సింహా తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి: యండి సిలార్



మచిలీపట్నం సెప్టెంబర్ 27 ప్రజాపాలన :శతాబ్దాల చారిత్రక భవనాలకు నిలయమైన మచిలీపట్నాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని చారిత్రిక పరిశోధకుడు ఎండి సిలార్ అన్నారు. భారతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ విద్యాలయంలో బుధవారం పర్యాటక దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిలార్ మాట్లాడుతూ మచిలీపట్నంలోని బందరుకోట ఏకాంబరేశ్వర ఆలయం, శివగంగ, ఆంగ్లేయుల కాలం నాటి జైలు, గంటస్థంబం, తదితర విశేషాలపై ప్రసంగించారు. భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) మచిలీపట్నం చాప్టర్ కన్వీనర్ డా. ఉడత్తు శ్రీనివాసరావు మాట్లాడుతూ పెను తుఫానులు ఎదుర్కొన్న మచిలీపట్నం ప్రముఖ విద్యాలయాలకు నెలవన్నారు. నోబుల్ కళాశాల, హిందూ కళాశాలలో ఎందరో మహనీయులు విద్యనభ్యసించా రన్నారు. ఆంధ్ర జాతీయ కళాశాలలో ఉపన్యాసకుడుగా పనిచేస్తున్న సమయంలో పింగళి వెంకయ్య జాతీయ పతాకానికి రూపకల్పన చేశారన్నారు. మంగినపూడి దత్త రామేశ్వరం లోని ద్వాదశ బావులు, చిలకలపూడి పాండురంగ స్వామి ఆలయం, అరబెల్ల, పాటర్ ల ప్రేమకు గుర్తుగా బందరు తాజ్ మహల్ గా పేరొందిన సెయింట్ మేరీస్ చర్చ్ దర్శనీయ స్థలాలు, పర్యాటక కేంద్రాలని సభాధ్యక్షుడు భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కారుమూరి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. విద్యాలయం ప్రిన్సిపాల్ కొమరగిరి చంద్రశేఖర్, పరిషత్ కార్యదర్శి ముదిగొండ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## సర్వ జనతా ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ కు వినతి పత్రం



మచిలీపట్నం సెప్టెంబర్ 27 ప్రజాపాలన :సర్వజన ఆస్పత్రిలో మూలకు చేర్చిన అత్యాధునిక పరికరములను అందుబాటులోకి తేవాలని, రిఫర్లు తగ్గించాలని ఆస్పత్రి సూపర్ ఇంటెండెంట్ కు కృష్ణాజిల్లా బీ.సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సర్వజన ఆసుపత్రికి టు డీ ఎకో, ఎండోస్కోపీ, కొలనోస్కోపి వంటి అత్యాధునిక వైద్య పరికరములు ఉన్నప్పటికీ వాటిని ఆస్పత్రి వర్గాలు మూలకు చేర్చడం వల్ల ప్రజాధనం వృధా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా విజయవాడకు అత్యధిక శాతం రిఫర్లు వెళు తుండడంతో, మెరుగైన వైద్య సేవల నిమిత్తం జిల్లా నలుమూలల నుంచి సర్వజన ఆస్పత్రికి వచ్చే రోగులు వారి బంధువులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని శేకుబోయిన వివరించారు. సంబంధిత అంశాలపై దృష్టి సారించి వైద్య పరికరాలను అందుబాటులోకి తెచ్చి, రిఫర్లు లేకుండా సర్వజన ఆస్పత్రిలోనే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ కు వినతిపత్రం సమర్పించినట్లుగా సుబ్రమణ్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో జోగి శివ, ధనికొండ చిన్ని, కోమటి శ్రీను, బెల్లం కొండ రవి, నడకుదిటి వెంకటేశ్వర రావు, జన్ను గోవిందు,నిక్కు రాధా కృష్ణ, చేబోయిన కోటయ్య, పామర్తి బాల,ఎం.గోపి,బోయిన రమేష్ తదితర బి.సి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అక్టోబర్ నెల నుండి గోధుమ పిండి



విజయవాడ: రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులందరికీ ఉచితముగా బియ్యం మరియు సబ్సిడీ ధరలపై చక్కెరను ప్రతి మాసము యమ్ డి యు వాహనాల ద్వారా ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుచున్నది. వీటికి అదనముగా మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా, ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అక్టోబర్ నెల నుండి రాష్ట్రం నందు గల 1.48 కోట్ల కార్డుదారుల కుటుంబాలకు ఫోర్టిఫికేషన్ ప్రక్రియను చేసి బలవర్ధకమైన గోధుమ పిండిని ప్రతి కిలో చొప్పున, రూ.16లకు పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగినది. ఇందుకు గాను సరిపడ మొత్తంలో గోధుమ పిండిని అన్ని జిల్లాలలో అక్టోబర్ నెల పంపిణీ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో గల అన్ని రేషన్ షాపుల నందు ఈ నెల 30వ తేది నాటికి సిద్ధంగా ఉంచబడును. ఈ మొత్తాన్ని అక్టోబర్ నెల ప్రజా పంపిణీలో భాగంగా 1వ తేదీ నుండి కార్డుదారులు పొందవచ్చును. ఇంకను గిరిజన జిల్లాలైన అల్లూరి సీతారామ రాజు జిల్లా మరియు పార్వతీపురం మన్యం జిల్లా నందు గల 10 గిరిజన మండలాలైన భామిని, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కొమరాడ, కురుపాం, మక్కువ, పాచిపెంట, పార్వతీపురం, సాలూరు మరియు సీతంపేట నందు గల 1.86 లక్షల కార్డుదారుల కుటుంబాలకు ప్రతి కార్డునకు 1 కిలో చొప్పున, కంది పప్పును కిలో ఒక్కింటికి రూ.67 చొప్పున పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగినది.కావున, సదరు ప్రాంత కార్డుదారులందరూ ఈ అవకాశమును వినియోగించుకొనవలసినదిగా తెలియజేయడమైనది. ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నయెడల 1967 టోల్ ఫ్రీ నెంబరుకు తెలియపరచ వలసినదిగా అరుణ్ కుమార్ కమీషనర్, పౌరసరఫరాల శాఖ,విజయవాడ కోరుతున్నారు.

# విద్యుత్ భారాలు తగ్గించాలి

## స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలి: సీపీఐ, సీపీఎం పార్టీల నేతలు డిమాండ్




విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి : విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విధానానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం పార్టీలు, ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో బుధవారం విశాఖలో ఎ పి ఇ పి డి సి ఎల్ సి ఎం డి కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. గురుద్వారా కూడలి నుంచి ఏపీ ఇపీడిసియల్ ప్రధాన కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన ఆర్థిక విధనాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందంటూ నినాదాలు చేశారు. విద్యుత్ చార్జీల బాదుడును భూతం మ్రరేతో ప్రదర్శన నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడులు మాట్లాడుతూ వేసవి గడిచినా విద్యుత్ బిల్లులు భారీగా వస్తున్నాయని, ప్రతినెల చార్జీలు పెరిగిపోతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కుని విద్యుత్ దోపిడీ సాగిస్తున్నాయని విమర్శించారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, 200 యూనిట్లు వరకు అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని వైసిపి మాట ఇచ్చి నమ్మకద్రోహం చేసిందని, వివిధ రూపాలలో విద్యుత్ భారాలు మోపిందని, చార్జీల పెంపు, ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, విద్యుత్ సుంకం, ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, అదనపు డిపాజిట్లు ఇలా రకరకాల పేర్లతో ప్రజలను వైసీపీ ప్రభుత్వం కొల్లగొడుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి నెల విద్యుత్ చార్జీలు పెంచే విధానాన్ని ప్రవేశపెట్టారని, రైతుల ఉచిత విద్యుత్కు ఎసరు పెడుతున్నారని, ఎస్సీ, ఎస్టీ, వృత్తిదారులకు ఇస్తున్న రాయితీలకు కోత పెడుతున్నారన్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి, కార్పొరేట్లకు పూర్తిగా లొంగిపోయిందని, "గతంలోని ప్రభుత్వాలు అడ్డగోలుగా బడా కంపెనీలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను సమీక్షిస్తామని మాట ఇచ్చి నేడు వైసిపి అదే బాటలో ప్రయాణిస్తున్నదని విమర్శించారు. 30 సంవత్సరాల పాటు వ్యవసాయనికి విద్యుత్తు అందించే కాంట్రాక్టను ఆదానికీ కట్ట పెట్టారని దుయ్యబట్టారు.

గతంలో వాడుకున్న కరెంటుకు తదుపరి భారం వేసే విధానాన్ని రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు నిలిపివేయాలని,వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును కొనసాగించాలని, ఎస్సీ, ఎస్టీ, వృత్తిదారులకు ఎక్కడ నివసిస్తున్నా 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్తు రాయితీని అందించాలని, 200 యూనిట్లు లోపు వినియోగించే పేదలందరికీ ఉచిత విద్యుత్ అందించాలని విద్యుత్ సవరణ బిల్లు – 2022ను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల స్థాయిలో నిర్వహించే జగనన్నకు చెబుదాం



ప్రజా పాలన దురుకుప్పం,సెప్టెంబర్ 27 : జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ప్రజా సమస్యల అర్జీలను పారదర్శకంగా పరిస్కారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం గంగాధర నెల్లూరు నియోజక వర్గం,వెదురుకుప్పం మండల కేంద్రం. ఎంపీడీఓ కార్యాలయం నందు వివిధ జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ రకాల సమస్యల తో ప్రజలు అందజేసిన ప్రజా సమస్యల అర్జీలను స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధింత శాఖల అధికారులకు అందజేసి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్, ఎంపీడీవో సుధాకర్ రావు గ్రామ సచివాలయం సిబ్బంది స్వదన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జనసేన నాయకురాలు రమాదేవి పుట్టినరోజు వేడుకలు



కంచికచర్ల సెప్టెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి జన సేన పార్టీ సీనియర్ నాయకురాలు తంబళ్లపల్లి రమా దేవి పుట్టిన రోజు సందర్భంగా కంచికచర్ల మండల అ ధ్యక్షుడు నాయన సతీష్ ఆధ్వర్యంలో మండలంలోని పేరకలపాడు సమీపంలో గల దేవినేని వెంకటరమ ణ,ప్రణీత ఆశ్రమం నందు, ఇబ్రహీంపట్నం మండలం ఫెర్రీ గ్రామంలోని సహాయం మాత బాలికల దివ్యాం గుల ఆశ్రమ నందు రమాదేవి పుట్టినరోజు వేడుకలు ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆశ్ర మంలో కేకు కట్ చేసి రమాదేవికి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం పళ్ళు, బియ్యం అం దించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తన రమాదేవి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షి స్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ కి ప్రతి ఒక్కరు సహకరించడం ద్వారా జయకేతనం ఎగరవేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి రమాదేవి ,పెద్దినీడి హరిబాబు జెర్రి పోతు ల చంటిబాబు పాల్గొన్నారు.

## చంద్రబాబు, లోకేష్ ను అరెస్ట్ చేస్తే వారి ఫోటోలు పెట్టుకుని ఎన్నికల్లో విజయం సాధిస్తాం

**రాష్ట్ర డాక్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర రావు**




పల్నాడు జిల్లా నరసరావుపేట సెప్టెంబర్ 27 (ప్రజా పాలన ప్రతినిధి.): జగన్ రెడ్డి నువ్వు బాబు ని లోకేష్ ని అరెస్ట్ చేస్తే వాళ్ల ఫోటోలు తోనే మేము గెలుస్తాం – డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. బుదవారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నరసరావుపేట మండల గ్రామ నాయకులు అందరికీ తన సంఘీభావాన్ని తెలియజేసిన డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు . ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాబు ఈరోజు కాకపోతే రేపైనా కడిగిన మృత్యువులా బయటకు వస్తారు ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసు కొట్టి వేస్తారు కానీ జగన్ రెడ్డి నీ మీద ఉన్న అన్ని కేసుల్లో నువ్వు బెయిల్ తీసుకొని బయట ఉన్నావు, నీ మీద ఉన్న కేసులన్నీ Dispose చేసి బయట తిరగ గలిగే దమ్ము నీకుందా అని అన్నారు. మీరు చంద్ర బాబు మీద పెట్టిన కేసు నెలలో రెండు నెలల్లోనూ Dispose చేసుకొని బయట తిరగ గలిగే దమ్ము మాకుంది ఎందుకంటే అక్కడ ఎలాంటి అవినీతి లేదు ఎలాంటి సాక్షాలు లేవు. జగన్ రెడ్డి మా మీద ఉన్న కేసులు పూర్తి విచారణకు మేము సిద్ధం నీ మీద ఉన్న కేసులు విచారణకు నువ్వు సిద్ధమైతే పది సంవత్సరాలు దొంగల బెయిల్ తీసుకొని ప్రతి శుక్రవారం పిటిషన్ లో వేసి కోర్టుకి ఎగనామా పెట్టడం ఇందులోనే మీ అవినీతి కనపడుతుంది.నారా లోకేష్ యువగళం పాదయాత్ర కూడా త్వరలో ప్రారంభం కాబోతుంది ఈ జగన్ రెడ్డి ఎ14గా నారా లోకేష్ ని పెట్టి అరెస్టు చేయాలని పిచ్చి చేష్టలు చేస్తున్నాడు. జగన్ రెడ్డికి ఒకటే చెబుతున్నాం నాయకులు ఉన్న లేకున్నా చంద్రబాబు నాయుడు , లోకేష్ ఫోటోతో గెలవగలం ఆని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## 450 రోజులుగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట 27 సెప్టెంబర్ ప్రజా పాలన ప్రతినిధి ప ట్టణంలోని మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాత య్య ఆధ్వర్యంలో గత 450 రోజులుగా అన్న క్యాం టీన్ కొనసాగించి పలువురు పేదలకు అన్నదానాన్ని భావిస్తున్నారు ఇదే క్రమంలో బుధవారం రోజు కూడా అన్నా క్యాంటీన్ కొనసాగించి అన్నదానాన్ని చేశారు బుధవారం రోజు చిల్లకల్లు గ్రామ వాస్తవ్యులు గోళ్ళ రా దాకృష్ణ 12వ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లితం డ్రులైన గోళ్ళ రామకృష్ణ, సైదాలక్ష్మి వితరణతో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారుముందు గా రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాం టీన్ లో కేక్ ను కట్ చేసిన అనంతరంఈ అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి జాతీయ కోశాధికారిమాజీ శా సనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మైనేని రాధాకృష్ణ, గోళ్ళ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో కొర్రకూటి సైదులు, రామకృ ష్ణ, నాగరాజు,కేళి నాగేశ్వరరావు, నరెడ్ల జయరెడ్డి ,ఈ మని నాగేశ్వరరావు (చిట్టి ), దేవులపల్లి రామస్వా మి,వేట వెంకయ్య,షేక్ షరీఫ్,సూరా సతీష్,కుంభ కోటి ,షేక్ రహిమ్,మరియు ఎస్.ఎల్.టి స్టాప్ వారు పాల్గొ న్నారు.

## 17వ రోజు కొనసాగిన తెదేపా నిరసన దీక్షలు




నరసాపురం, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపాదినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు పట్ల నిరసన వ్యక్తం చేస్తూ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 17వ రోజు బుధవారం నరసాపురం మండలానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్రబాబు నాయుడుకు సంఘీభావం తెలియజేస్తూ నిరాహార దీక్షలో పాల్గొనగా తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు వారిచే దీక్షలను ప్రారంభింపజేశారు. ఈ రిలే నిరాహార దీక్షలలో నరసాపురం మండల తెదేపా అధ్యక్షుడు వాతాడి ఉమా మహేశ్వరరావు, అందే రామకృష్ణ, గుబ్బల రాధాకృష్ణ, బైనపాలెం శివశంకర రావు, వెన్న బాబురావు, పెచ్చెట్టి శ్రీనివాసరావు, కొట్టు సత్యనారాయణ, దండే ధనకుమార్, వేగి కుమార్, విజయరాజు, గుబ్బల లక్ష్మణరావు, నాగిడి రాంబాబు, మల్లాడి మూర్తి, సంకు భాస్కర నాయుడు, నందా రామకృష్ణ, బస్వాని నాగమణి, ఎం. జయరాం, ఎం. అమ్మన్న, చిట్టూరి కరుణ కుమార్, వై.పూర్ణచంద్రరావు, చిట్టిబాబు, నాగార్జున, సుబ్రహ్మణ్యం, జైరాజు, చెల్లుబోయిన చందర్రావు, కడలి మాసేను, తిరుమాని తాతయ్య, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, ముస్కుడి రవి, కాగితపు వెంకటేశ్వరరావు, కొల్లు పెద్దిరాజు, కడలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం'




నరసాపురం, సెప్టెంబరు 27 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారం చూపి వారు సంతృప్తి చెందేందుకు ప్రభుత్వం జగనన్నకు చెబుదాం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి పేర్కొన్నారు. జగనన్నకు చెబుదాం మండల స్థాయి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం బుధవారం స్థానిక మునిసిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇన్చార్జి ఆర్డీవో, డిఆర్వో కె.కృష్ణవేణి, డిఎస్పీ కె.రవి మనోహరాచారి, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు కలెక్టరేటు వరకు రాకుండా మండలంలోనే అధికారులతో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. దీనిలో భాగంగా నరసాపురంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీదారులతో మాట్లాడి సెల్ఫీ తీసుకుని, తగిన విచారణ నిర్వహించి, నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులే గ్రామాలకు వెళుతున్నందువల్ల ప్రజల్లో సంతృప్తి పెరుగుతుందని కలెక్టరు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇంచార్చి ఆర్డీవో, జిల్లా రెవిన్యూ అధికారి కె కృష్ణవేణి, డిఎస్పీ కె రవి మనోహర ఆచారి, జిల్లా వివిధ శాఖలు అధికారులు, పురపాలక సంఘం కమిషనరు డా. కె వెంకటేశ్వర రావు, తహాశీల్దారు యస్.యం. ఫాజిల్, యంపిడివో వై.యన్.యస్ ప్రసాద యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని నిమజ్జన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట సెప్టెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి మం డలపరిధిలో మల్కాపురం గ్రామంలో యాదవ బజా రులో యాదవ యూత్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జనం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకొబ్బరికాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించారుఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు



బాపట్ల జిల్లా ప్రజపాలన 27: కార్యక్రమాల్లో భాగంగ చీరాల ఇంజనీరింగ్ కాలేజ్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది కావున భారతీయ జనతా పార్టీ యువ మోర్చా కుటుంబ సభ్యులందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బాపట్ల జిల్లా యువమోర్చా అధ్యక్షులు నాశన మణికుమార్ ఉపాధ్యక్షులు కృష్ణ చైతన్య జనరల్ సెక్రెటరీ మురళి నాగేంద్ర వర్మ మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు వెంకయ్య కుమార్ రాజా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..

## వివాహిత మహిళ లింగాల ధనలక్ష్మి (23) అదృశ్యం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 27: విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం తగరపువలస లోని లింగాల ధనలక్ష్మి వయస్సు 23 వైఫ్ ఆఫ్ బాబురావు 28 ఈమె బి ఎస్సి చదువుకుంది, తన భర్త దివిస్ కంపెనీలో వర్క్ చేస్తున్నాను మీము ప్రస్తుత తగరపువలస అడ్రస్ నవితా ట్రాన్స్పోర్ట్ వద్ద ఉంటున్నాం అయితే ఈనెల 25వ తేదీన యధావిధిగా భర్త ఉద్యోగరీత్యా కంపెనీకి వెళ్లి తిరిగి ఇంటికి రాగా తన భార్య ఇంటిలో లేదని వెతికాగ ఎక్కడా కనిపించకపోవడంతో భీమిలి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్ చేసి దర్యాప్తు నిమిత్తం హెడ్ కానిస్టేబుల్ జి వెంకటేశ్వరరావుకి అప్పజెప్పడం జరిగిందని వెల్లడించారు

## చంద్రబాబు విడుదల కోరుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరాహార దీక్షలు



నందిగామ సెప్టెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: చంద్ర బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ గత 15 రోజుల నుండి పట్టణ పరిధిలో రైతు పేటలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు నాయకులు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌ మ్య ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు అదే క్రమంలో బుధవారం కూడా పలువురు నేతలు దీ క్షలో కూర్చున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులను బనాయించ డమే జగన్ రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరిందనడానికి ని దర్శనం అన్నారుబుధవారంవీరులపాడు మండలం కొణతాలపల్లి, దాచవరం,చందర్లపాడు మండలం ఏ టూరు,చింతలపాడు గ్రామాల తెలుగుదేశం పార్టీ నే తలకు జనసేన నేతలు మరియు స్థానిక తెదేపా నేత లతో కలిసి దండలను వేసి దీక్షను ప్రారంభించి వారి దీక్షకు సంఘీభావం తెలియజేసిన మాజీ శాసనస భ్యురాలు తంగిరాల సౌమ్య



# “మ్యాడ్” విషయంలో యంగ్ ప్రొడ్యూసర్ సూపర్ కాన్ఫిడెన్స్.!




టాలీవుడ్ కి లేటెస్ట్ గా పరిచయం అవుతున్న యంగ్ హీరో యంగ్ టైగర్ ఎన్టీఆర్ బావమరిది నర్నె నితిన్ పరిచయం అవుతున్న సినిమానే “మ్యాడ్”. మన టాలీవుడ్ యంగ్ అండ్ డైనమిక్ ప్రొడ్యూసర్ నాగవంశీ నిర్మాణం వహించిన ఈ చిత్రం అయితే ఈ 28న విడుదల కావాల్సి ఉంది కానీ తరువాతకి మేకర్స్ వాయిదా వేశారు. ఇక ఈ ఫన్ రైడ్ ని అయితే యంగ్ దర్శకుడు శంకర్ తెరకెక్కించగా ఇప్పటికే వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ కి యూత్ నుంచి మంచి రెస్పాన్స్ కూడా వచ్చింది. ఇక ఇదిలా మేకర్స్ ఇప్పుడు ప్రమోషన్స్ ని కూడా జోరుగా చేస్తుండగా ఈ సినిమా విషయంలో నాగవంశీ చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. ఈ సినిమా హిలేరియస్ ఎంటర్టైనర్ జాతి రత్నాలు కన్నా ఒక్కసారైనా తక్కువ నవ్వితే టికెట్ డబ్బులు వెనక్కి ఇచ్చేస్తా అని స్టేట్మెంట్ ఇచ్చారు. అంటే ఈ సినిమా విషయంలో వారు ఎంత నమ్మకంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. మరి ఆ రేంజ్ లో ఈ సినిమా ఉందో లేదో వేచి చూడాలి.

# “టైగర్ నాగేశ్వరరావు” పై పెరుగుతున్న అంచనాలు.!

మాస్ మహారాజ రవితేజ హీరోగా బాలీవుడ్ యంగ్ హీరోయిన్ నపూర్ సనన్ హీరోయిన్ గా దర్శకుడు వంశీ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం టైగర్ నాగేశ్వరరావు కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రాన్ని అయితే మేకర్స్ రవితేజ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో నెవర్ బిఫోర్ సెట్టింగ్స్ తో అయితే నిర్మాణం వహించారు. మరి అందుకు తగ్గట్టుగానే ఓ రేంజ్ లో హైప్ ని అందుకున్న ఈ చిత్రం నుంచి ట్రైలర్ పై కూడా మేకర్స్ సాలిడ్ అప్డేట్ ని అందించారు. అయితే వీటితోనే మంచి అంచనాలు అయితే మేకర్స్ అంతకంతకూ పెంచుతూ వెళ్తున్నారు అని చెప్పాలి. ఇప్పటికే టీజర్ కి మాసివ్ స్పంద వచ్చింది. దీనితో ఈ ట్రైలర్ సహా సినిమా విషయంలో కూడా ఇప్పుడు ఫ్యాన్స్ లో అయితే మరింత నమ్మకం కలుగుతుంది. వీటితో అయితే ఇప్పటివరకు హైప్ మీటర్ లో మాత్రం టైగర్ నాగేశ్వరరావు గ్రాఫ్ పెంచుకుంటూ వెళ్తుంది తప్పితే తగ్గలేదు అని చెప్పాలి. ఇక ఈ భారీ సినిమాకి జివి ప్రకాష్ సంగీతం అందించగా అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ వారు నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.




# శ్రీ లీల రిలేషన్ లో ఉంది: రామ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన స్కంద చిత్రం విడుదలకు సిద్ధం అయింది. మరి కొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న స్కంద సినిమా ప్రమోషన్ లో భాగంగా రామ్ మరియు హీరోయిన్ శ్రీలీల ఇద్దరూ కూడా గత కొన్ని రోజులుగా మీడియా ముందు సందడి చేస్తున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఇద్దరు కూడా పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. యాంకర్ మీ ఇద్దరిలో ఎవరికి అయినా బ్రేకప్ అయిందా అన్నట్లుగా ప్రశ్నించగా.. రామ్ వెంటనే ఔను అనే ప్లకార్డ్ ను చూపించాడు. నాకు బ్రేకప్ అయిందని రామ్ బాహాటంగానే ప్రకటించడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే శ్రీలీల మాత్రం తనకు బ్రేకప్ ఏమీ అవ్వలేదు అన్నట్లుగా నో ప్లకార్డ్ చూపించింది. శ్రీలీల బ్రేకప్ జరగలేదు అనగానే రామ్ కల్పించుకుని.. ఔను శ్రీలీలకి బ్రేకప్ అవ్వలేదు. ఆమె ఇంకా రిలేషన్ లో ఉంది. అందుకే బ్రేకప్ కాలేదు అన్నాడు. వెంటనే శ్రీలీల స్పందిస్తూ నేను రిలేషన్ లో లేను. అలాగే బ్రేకప్ కూడా కాలేదు. రిలేషన్ లో ఉండటం కోసం వెయిట్ చేస్తున్నాను. తప్పకుండా మంచి వ్యక్తి తారసపడితే రిలేషన్ షిప్ మొదలు పెడతాను అన్నట్లుగా చెప్పుకొచ్చింది. రామ్ మరియు శ్రీలీల లు తమ బ్రేకప్ ల గురించి బాహాటంగా మాట్లాడటం అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ మధ్య కాలంలో శ్రీలీల ఉన్న బిజీకి కనీసం తినేందుకు కూడా సమయం లేకుండా ఉండి ఉంటుంది. అలాంటి శ్రీలీల రిలేషన్ లో ఉండక పోవచ్చు అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం చేతిలో పది



సినిమాలతో బిజీగా ఉన్న శ్రీలీల స్కంద సినిమా తో రేపు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. వరుసగా మంచి సక్సెస్ లను దక్కించుకుంటున్న శ్రీలీలకు స్కంద సినిమా ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# అప్పటి వరకు రెస్ట్‌లోనే ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మోకాలి సర్జరీ కోసం యూరోప్ వెళ్లిన సంగతి తెలిసిందే. ఇప్పుడా శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైనట్లు తెలిసింది. దీంతో కొంతకాలం పాటు డార్లింగ్ రెస్ట్ తీసుకోబోతున్నారట. దాదాపు అక్టోబర్ నెల మొత్తం ఆయన విశ్రాంతి తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. నవంబర్ నుంచి తిరిగి సెట్స్?లోకి అడుగుపెడతారట. వాస్తవానికి ప్రభాస్ చాలా కాలం నుంచే మోకాలి గాయంతో బాధపడుతున్నారు. ఆదిపురుష్ ప్రమోషన్స్ సమయంలోనే ఆయన నడిచే విధానంలో తేడా కనిపించింది. దీంతో ఆయన అభిమానులంతా ఎంతో బాధపడ్డారు. అయినా అప్పటి నుంచి గాయంతోనే షూటింగ్స్?లో పాల్గొంటూనే ఉన్నారు. అయితే ఆ సమయంలోనూ సర్జరీ కోసం



ప్రభాస్ ఫారెన్ వెళ్లినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఎట్టకేలకు సలార్ మూవీ చిత్రీకరణ పూర్తైన తర్వాత ప్రభాస్ సర్జరీ చేయించుకున్నారు. ఈ సర్జరీ నుంచి కోలుకున్న తర్వాత ప్రభాస్.. నాగ అశ్విన్ ప్రతిష్టాత్మక సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఏడీ , మారుతి హారర్ సినిమా సెట్స్?లో జాయిన్ అవుతారట. ఈ రెండింటిలో కల్కికి ఎక్కువగా డేట్స్? ఇచ్చి త్వరగా పూర్తి చేస్తారట. వచ్చే ఏడాది ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. అనంతరం ఈ రెండు చిత్రాలు పూర్తైన తర్వాత మళ్లీ ఒకేసారి రెండు చిత్రాలను సెట్స్?పైకి తీసుకెళ్తారట ప్రభాస్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్, హను రాఘవపూడితో ఓ ప్రేమ కథా చిత్రాన్ని సెట్స్ పైకి తీసుకెళ్లాలని అనుకుంటున్నారట.

2024 వేసవి తర్వాతే వీటిని వట్టాలెక్కించాలని భావిస్తున్నట్లు బయట కథనాలు వస్తున్నాయి. ఇకపోతే ప్రభాస్ పెళ్లి విషయం గురించి కూడా మరోసారి చర్చ తెరపైకి వచ్చింది. ఈ ఏడాది లేదా వచ్చే ఏడాది తప్పకుండా చేసుకుంటారని డార్లింగ్ కుటంబ సభ్యులతో పాటు అభిమానులు, సినీ వర్గాలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. చూడాలి మరి ప్రభాస్ ఏం చేస్తారో..

# రాజమౌళి కన్నా ముందు మహేష్ మరో సినిమా?

ప్రస్తుతం మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న చిత్రం “గుంటూరు కారం” కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం షూటింగ్ ఇపుడు శరవేగంగా కంప్లీట్ అవుతుంది ఇక ఈ సినిమా తర్వాత అయితే మహేష్ నంచి అవైటెడ్ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ దర్శక దిగ్గజం ఎస్ ఎస్ రాజమౌళితో సెన్సేషనల్ ప్రాజెక్ట్ ఆల్రెడీ లాక్ చేసుకున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రం మహేష్ కెరీర్ లో 29వ సినిమా కాగా ఇప్పుడు సాలిడ్ బజ్ ఒకటి వినిపిస్తుంది.ఇది వరకే రాజమౌళితో సినిమా కన్నా ముందే మరో సినిమా చేసే ఛాన్స్ ఉందని టాక్ రాగా ఇప్పుడు అయితే ఈ సినిమా లాక్ చేసినట్టుగా స్ట్రాంగ్ బజ్ మొదలైంది. మహేష్ రాజమౌళితో స్టార్ట్ చేసే ముందే ఫాస్ట్ గా కంప్లీట్ చేయనున్నారని తెలుస్తుంది. మరి ఇది అయితే దర్శకుడు అనీల్ రావిపూడితో ఉండొచ్చని తెలుస్తుంది. మరి ఇక ఈ ప్రాజెక్ట్ పై అఫీషియల్ క్లారిటీ వస్తే కానీ కథ వెళ్ళదు.



# టైగర్ పిల్లకు.. హిట్టొస్తే ఆగేనా..?



బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ తెలుగులో రెండు సినిమాలు చేసింది. కానీ, ఇక్కడ స్టార్ హీరోయిన్ రేంజ్ కి అందుకోలేకపోయింది. ఇప్పుడు ఆమె చెల్లెలు నుపుర్ సనన్ టాలీవుడ్ లో సత్తా చాటడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం నుపుర్ సనన్ మాస్ మహారాజా రవితేజ సరసన టైగర్ నాగేశ్వరరావు మూవీలో నటిస్తోంది. ఈ మూవీపై మంచి అంచనాలే ఉన్నాయి. కచ్చితంగా ఈ మూవీ తో రవితేజ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంటాడనే నమ్మకంతో ఉన్నాడు. కాగా, ఈ మూవీ కనుక హిట్ అయితే, హీరోయిన్ నుపుర్ సనన్ కెరీర్ కి ఇక తిరుగులేనట్లే. ఎందుకంటే, అందంలో నుపుర్ తన అక్క కృతికి ఏ మాత్రం తీసిపోదు. రీసెంట్ గా మూవీ నుంచి ఓ పాట విడుదల చేయగా, అందులోనూ నుపుర్ చాలా అందంగా కనపడింది.దీంతో, ప్రస్తుతం అందరి కళ్లు నుపుర్ మీదే ఉన్నాయి. మూవీకి పాజిటివ్ టాక్ వస్తే, ఆఫర్లు క్యూ కట్టడం ఖాయం. ప్రస్తుతం టాలీవుడ్ లో శ్రీలీల జోరు నడుస్తోంది. ఆ తర్వాతి స్థానాన్ని నుపుర్ అందుకుంటుందో లేదో చూడాలి.ఇక, సోషల్ మీడియాలో కూడా నుపుర్ చాలా చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా, బ్లాక్ కలర్ డ్రెస్ లో ఉన్న ఫోటోలను షేర్ చేసింది. ఆ నలుపు రంగు డ్రెస్ లో పద్దతిగా కనపడుతూనే, తన క్లీవేజ్ అందాలు కనిపించేలా, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం విశేషం. ఎందుకంటే.. ఇక, టైగర్ నాగేశ్వరరావు మూవీ విషయానికి వస్తే, స్టూవర్టుపురం గజదొంగ టైగర్ నాగేశ్వరరావు జీవితం సినిమా తీయాలని చాలా మంది చాలా సార్లు అనుకున్నారు. ఎట్టకేలకు మాస్ రాజాతో అది పూర్తౌతోంది. ఈ సినిమాకు వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాని ఐదు భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా విడుదల చేయనున్నారు. గజదొంగగా రవితేజ లుక్ ఆకట్టుకుంది. ఆయన కళ్లల్లో ఇంటెన్సిటీ క్లియర్ గా కనపడుతోంది. రావణాసుర ఫ్లాప్ తో ఉన్న రవితేజ కు ఈ సినిమా హిట్ అవ్వడం చాలా అవసరం. ఆ హిట్ ఈ సినిమా అందిస్తుందనే ఆశతో చిత్ర బృందం ఉంది. దసరా కానుకగా టైగర్ నాగేశ్వరరావు అక్టోబర్ 20న విడుదల కానుంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES “D.NO : 3-88, “C/O CHANDRA THEATER,“ GOSALA VILLAGE, “MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151.“MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.